వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

రాష్ట్రానికి 20 కంపెనీల బలగాలు

● ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్‌కుమార్ మీనా

గుంటూరు, మే 27 (వార్తాప్రభ) : పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లు, దాడులను దృష్టిలో ఉంచుకొని కౌంటింగ్ నాటికి రాష్ట్రానికి 20 కంపెనీల బలగాలను రప్పిస్తున్నట్లు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. కౌంటింగ్ రోజు, ఆ తర్వాత కూడా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను సోమవారం ఆయన పరిశీలించారు. మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు భౌతికంగా రెండు పర్యాయాలు స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. పల్నాడులో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, కేవలం పోలింగ్ తర్వాత మాత్రమే అల్లర్లు జరిగాయని తెలిపారు.

సంపుటి : 23 | సంచిక : 77 | ది.28-5-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-

ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని

విజయవంతం చేయాలి

● త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించాలి

● వీడియో కాన్ఫరెన్స్‌లో దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

వెలగపూడి,మే 27 (వార్తాప్రభ) : వచ్చే నెల 4న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేసుకోవాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన విషయంలో ఏమాత్రం జాప్యం చేయకుండా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించాలన్నారు. ఐదు దశల్లో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల సీఈవో లు, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, జిల్లాల ఎన్నికల అధికారులతో ఎలక్షన్ కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సందు తో కలసి సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఓట్ల లెక్కింపుకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా దేశవ్యాప్తంగా జరుగుచున్న సార్వత్రిక ఎన్నికలను అందరి సమిష్టి కృషితో ఎంతో విజయవంతంగా జరుగుచున్నదని అభినందించారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు రోజు ఈవీఎం లను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద క్రౌడ్ మేనేజ్మంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత పాస్ లేకుండా ఎవరినీ అనుమతించవద్దన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పవర్ బ్యాక్‌అప్, ఫైర్ సేఫ్టీ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర ఆరోగ్య సేవలు అందజేసేందుకు అంబులెన్సులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈవీఎంలలో పోల్ అయిన ఓట్ల లెక్కింపుకు సంబందించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి ముందస్తుగానే సరైన శిక్షణ నివ్వాలన్నారు. సుశిక్షితులైన ఎన్నికల సిబ్బందితో పాటు

కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్ వంటి ఐ.టి. పరికాలను ముందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాల సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కౌంటింగ్ రోజు లెక్కించే ఈవీఎం లను ఎడాపెడా పడేయకుండా ఒక క్రమ పద్ధతిలో తీసుకురావడం, ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తదుపరి "లెక్కింపు పూర్తి అయినట్లుగా" ఆయా ఈవీఎం లపై మార్కుచేస్తూ వెంటనే వాటిని సీల్ చేసి ఒక క్రమపద్ధతిలో సురక్షితంగా భద్రపర్చాలన్నారు. అనవసరంగా ఈవీఎం లను అటూ ఇటూ మూవ్ చేయవద్దని సూచించారు. ఎలక్ట్రానిక్ ట్రాన్సుఫర్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను చక్కగా నిర్వహించాలని, వాటి లెక్కింపుకు సంబంధించి ప్రత్యేకంగా టేబుళ్లను, స్కానర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించే విషయంలో ఏమాత్రము ఆలశ్యం చేయవద్దని, డిస్ప్లే బోర్డుల ద్వారా ఎప్పటి కప్పుడు ఖచ్చితమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, అదనపు సీఈఓ లు పి కోటేశ్వరరావు, ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఐదు దశల్లో ఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిస్సా, సిక్కిం అసెంబ్లీలతోపాటు 543 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు, డి ఈ ఓ, ఆయా రాష్ట్రాల చీఫ్ ఎలెక్టోరల్ అధికారులు వారి ప్రాంతాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

నెత్తురోడిన రహదారులు

రాష్ట్రంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 11 మంది దుర్మరణం

● తిరుపతి, కృష్ణా జిల్లాల్లో జరిగిన ప్రమాదాల్లో 8మంది మృతి ● కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం రామవరం వద్ద ఇద్దరు ● అనకాపల్లి జిల్లాలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మరో వ్యక్తి మృతి

విజయవాడ,మే 27 (వార్తాప్రభ) : మృతుల్లో ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతులు స్వామినాథన్(35), రాకేష్ (12), రాధ ప్రియా (14), గోపి (31)కాగా, తీవ్ర గాయాలపాలైన సత్య (30) విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. జాతీయ రహదారి పై ట్రాఫిక్ కి ఇబ్బంది లేకుండా కారును హైవే పెట్రోలింగ్ సిబ్బంది పక్కకు తీశారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిపై రెండు వేర్వేరు ప్రమాదాలు సంభవించాయి. సోమవారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో సి.మల్లవరం వద్ద తిరుపతి నుంచి చిత్తూరుకు వెళుతున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని మరో రోడ్డులోకి దూసుకెళ్లిన కారులో మంటలు వ్యాపించాయి. అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. అదే మార్గంలో ఎం.కొంగరవారిపల్లి వద్ద మరో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. నెల్లూరు నుంచి వేలూరు సి.యం.సి ఆసుపత్రికి వెళుతూ ఎం.కొంగర వారిపల్లి వద్ద డివైడర్ను బలంగా ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. కారు నుంచి ఒక మృతదేహాన్ని మాత్రమే పోలీసులు బయటకు తీయగలిగారు. మరో మూడు మృతదేహాలను వెలికి తీయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తీవ్ర గాయాలైన మరో ఇద్దరిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ల నిద్రమత్తే ఈ ప్రమాదాలకు కారణమని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. జాతీయ రహదారి కావడంతో రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చంద్రగిరి పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు సీఐ శ్రీరాములు తెలిపారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం వద్ద కారు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మృతులు విశ్రాంత జడ్జి వి.మోహన్‌కుమార్, శ్రీనుగా పోలీసులు గుర్తించారు. మోహన్‌కుమార్ ఏపీ రెరా ఎడ్వాయిడికేటింగ్ అధికారిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. అనకాపల్లి జిల్లా న్యాయంపూడి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. రోడ్డు ప్రమాదాల్లో 11 మంది మృతి చెందడంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా ఎం.కొంగవరం, కృష్ణాజిల్లా కోడూరుపాడు, కాకినాడ జిల్లా రాయవరం వద్ద జరిగిన ప్రమాదాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కోడూరుపాడు వద్ద సోమవారం ఉదయంఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై-కోల్ కతా జాతీయ రహదారి పై మంగళగిరి నుంచి విశాఖపట్టణం శీతల పానీయాల తో వెళుతున్న ట్రాలీ లారీ కొవ్వూరు నుంచి తమిళనాడు వెళ్తున్న కారు ట్రాలిలారీ ని ఢీకొంది. వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి మొదట డివైడర్ను ఢీకొట్టంతో పాటు ఎదురు గా వస్తున్న ట్రాలీని ఢీకొట్టింది. కారు నుజ్జను నుజ్జు అవటం తో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రం గా గాయపడిన మహిళను కారు నుంచి బయటకు తీసి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతులు తమినాళనాడు వాసులు గా గుర్తించారు. ఫైనాన్స్ వ్యాపారం చేసి స్వామినాథన్ తన కుటుంబం తో కలిసి కొవ్వూరు వచ్చి తిరుగు ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు వీరవల్లి పోలీసులు తెలిపారు.

వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు: సీఎస్ శాంతి కుమారి..

హైదరాబాద్,మే 27 (వార్తాప్రభ) : జూన్ 2న రాష్ట్ర అవతరణ ఉత్సవాలను వైభవంగా నిర్వహించ నున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. తెలంగాణ అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై సచివాలయంలో వివిధ శాఖల కార్యర్శులు, ఉన్నతాధికారులతో సీఎస్ శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జూన్ 2న ఉదయం గన్‌పార్క్ లోని అమర వీరుల స్థూపం వద్ద అమరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించడంతో పాటు, సందేశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్యాంక్ బండ్‌పై రాష్ట్రం లోని అన్ని కళా రూపాలతో పెద్ద ఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు చెప్పారు. దాంతో పాటు శిక్షణ పొందుతున్న 5 వేల మంది పోలీస్ అధికారులు బ్యాండ్‌తో ఈ ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేసి హస్తకళలు, చేనేత, స్వయం సహాయక బృందాలతో తయారు చేసిన పలు వస్తువులతో పాటు నగరం లోని పేరొందిన హోటల్స్‌తో ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి హాజరయ్యే నగర పౌరులతో వచ్చే పిల్లలకు పలు క్రీడలతో కూడిన వినోద శాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్‌పై సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శనతో పాటు లేజర్ షో ఏర్పాటు చేశామని శాంతి కుమారి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీపీ రవి గుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిశోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, అడిషనల్ డీజీలు సంజయ్ కుమార్ జైన్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, నగర పోలీస్ అడిషనల్ కమిషనర్, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఎన్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, హెచ్ఎండీఏ అడిషనల్ కమిషనర్ ఆమ్రపాలి కాటా పాల్గొన్నారు.

మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి మృతి పట్ల చంద్రబాబు సంతాపం

● నాడు ఎన్టీఆర్ క్యాబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన సీతాదేవి● ఈ ఉదయం హైదరాబాదులో గుండెపోటుతో కన్నుమూత

విజయవాడ, మే 27 (వార్తాప్రభ) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంతి యెర్నేని సీతాదేవి మృతి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. సీతాదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాడు ఎన్టీఆర్ క్యాబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా సీతాదేవి తనదైన ముద్రవేశారని చంద్రబాబు కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. యెర్నేని సీతాదేవి ఇవాళ ఉదయం హైదరాబాదులోని నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. ముదినేపల్లి (ప్రస్తుతం ఏలూరు జిల్లా) నుంచి రెండు పర్యాయాలు ఆమె ఎమ్మెల్యేగా గెలిచారు. ఆమె 2013లో బీజేపీలో చేరారు.

సకాలంలో మండల కేంద్రాలకు స్కూల్ బ్యాగులు

● ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా 250 ట్రక్కుల్లో ఫ్యాక్టరీల నుండి రాష్ట్రానికి స్కూల్ బ్యాగ్ ల స్టాక్ ● అంతరాష్ట్ర సరిహద్దుల్లో రాకపోకల సవాళ్లను అధిగమించడానికి ప్రణాళిక ● ప్రతి ట్రక్కు డ్రైవర్ కు అండర్ టేకింగ్ ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ ● నాణ్యత విషయంలో రాజీలేదని సిబ్బందికి, నాణ్యతా నియంత్రణ బృందానికి దిశానిర్దేశం ● పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

విజయవాడ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని మండల కేంద్రాలకు స్కూల్ బ్యాగ్ లను సకాలంలో చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అంతరాష్ట్రాల మధ్య రాకపోకల విషయంలో ఆంక్షలు ఉన్నాయని, ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా స్కూల్ బ్యాగ్ లు తయారయ్యే ఫ్యాక్టరీ నుండి ట్రక్కుల ద్వారా రాష్ట్రంలోని మండల కేంద్రాలకు వాటిని తరలించే ప్రక్రియ సవాళ్లతో కూడుకున్నదన్నారు. అంతరాష్ట్రాలను దాటి వచ్చే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 250 ట్రక్కుల ద్వారా స్కూల్ బ్యాగ్ లను రాష్ట్రానికి తరలించడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. మండల కేంద్రాలను చేరడానికి ఒక్కో ట్రక్ రెండు మూడు రాష్ట్రాలను, మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలను దాటి స్టాక్ ను చేర్చాల్సి ఉండటంతో అంతరాష్ట్ర సరిహద్దులను దాటేటప్పుడు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి ప్రతి ట్రక్కు డ్రైవర్ కు ఒక అండర్ టేకింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో డ్రైవర్లు అండర్ టేకింగ్ చూపించడం ద్వారా స్టాక్ రాష్ట్ర ప్రభుత్వానికి

చెందినదని స్పష్టం చేసి గమ్యస్థానాలను చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ నాణ్యత నియంత్రణ బృందానికి, ప్రతి సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

మల్టినేషనల్ కంపేనీలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగాలు

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ● రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న జాబ్ ఎచీవర్స్ డే వేడుకలు ● జాబ్ మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సిలబస్ మార్పులు ● ఈ విద్యా సంవత్సరంలోనే 12,000 మంది విద్యార్థులకు ఉద్యోగం ● గరిష్టంగా ఎనిమిది లక్షల ప్యాకేజీతో అందివస్తున్న అవకాశం

విశాఖపట్నం,మే 27 (వార్తాప్రభ) : ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు పూర్తి చేయవచ్చని, అందుకు అయా సంస్థలే అవకాశాలు కల్పిస్తున్నాయని సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులు అంది వచ్చిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాలిటెక్నక్ లలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాబ్ ఎచీవర్స్ డే కార్యక్రమాలు సోమవారం కూడా కొనసాగాయి. విశాఖప ట్నం, శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో నిర్వహించిన కార్యక్రమా ముఖ్య అతిథిగా హాజరైన నాగరాణి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారిలో 12,000 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ సంస్థలలో క్యాంపస్ ప్లేస్ మెంట్లు సాధించా రన్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్ ల ద్వారా నియామకమైన విద్యార్థుల జీత భత్యాలు కూడా గణనీయంగా ఉన్నాయని, అనేక మంది విద్యార్థులు 8 లక్షల వార్షిక వేతనం ఆఫర్ ను అందుకున్నారని, సగటు జీతం ప్యాకేజీ కూడా 3 లక్షలు ఉందని అన్నారు. రాష్ట్రంలోని పాలిటె క్నిక్ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యంపై పరిశ్రమల విశ్వాసాన్ని ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు ఉన్నాయని సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. సాంకేతిక విద్యా శాఖ ఆధ్వ ర్యంలోని ఉపాధి విభాగం ఈ విషయంలో మెరుగైన పనితీరును ప్రదర్శించిందన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యో గం కల్పించటమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. టెక్సాస్ ఇన్‌స్ట్రు మెంట్స్, థాట్‌వర్క్స్, మెఘా ఇంజనీరింగ్, జిఇ ఏరోస్పేస్, మోస్ చిప్, సుజ్లాన్, అమరరాజా, అర్సరల్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్, ఎఫ్ట్రా నిక్స్, మేధా సర్వో, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, షాపూర్జీ పల్లంజీ, అల్ఫా జ్ లఫలస్కీ, త్రావల్‌కి, త్రావల్ ప్రాజెక్ట్, రాయల్ ఎన్‌ఫీల్డ్, వీల్స్ ఇండి యా, స్మార్ట్‌డివి టెక్నాలజీస్, నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, హెచ్ఎల్ మాండో ఆనంద్ ఇండియా వంటి ప్రధాన సంస్థలలో ఉపాధి చూపామని నాగరాణి స్పష్టంచేసారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడానికి సాంకతిక విద్యా శాఖ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్‌లను తీర్చేలా వారిని సన్నద్ధం చేస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ జివిఎన్ ప్రసాద్, ఒడిన్ కంట్రోల్ ఎండి ఎస్ నందగోపాల్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం గణపతి, సాంకతిక విద్యా శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎంఎవి రామకృష్ణ, సాంకేతిక విద్యా శిక్షణా మండలి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జానకిరామయ్య, కళాశాల ప్రిన్సిపల్ కె.నారాయణ రావు, టిపిఓ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వార్తాప్రభ - పంచాంగం

మంగళవారము, మే 28, 2024

రాహుకాలం - 15:30 నుండి 17:08 వరకు

యమగండం - 08:57 నుండి 10:36 వరకు

అమృత ఘడియలు - 22:38 నుండి 23:45

దుర్ముహూర్తం - 08:08 నుండి 09:00 వరకు

తిథి - పంచమి 15:24 వరకు

నక్షత్రం - ఉత్తరాషాఢ 19:33 వరకు

వార్తాప్రభ - రాశిఫలాలు



ఈరోజు ద్వాదశ రాశులపై మూలా నక్షత్ర ప్రభావం ఉంటుంది. ఇదే సమయంలో శుక్ల యోగం, బ్రహ్మ యోగం ఏర్పడనున్నాయి. ఈ శుభ యోగాల కారణంగా మేషం, కర్కాటకం, సింహంతో సహా కొన్ని రాశుల వారికి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ఈ సందర్భంగా మేషం నుంచి మీన రాశుల వారికి ఏ మేరకు అదృష్టం రానుంది. 12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

మేష రాశి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు చాలా విషయాల్లో ఉత్సాహంగా ఉంటుంది. మీ ఆదాయం పెరగడం వల్ల మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. మీ డబ్బులో కొంత భాగాన్ని కూడా శుభకార్యాలకు ఖర్చు చేస్తారు. మీ ప్రియమైన వారితో సామరస్యాన్ని కొనసాగించాలి. లేకుంటే మీకు ఇబ్బందులు తలెత్తొచ్చు. ఈరోజు మీ డబ్బుకు సంబంధించి కొన్ని విషయాలు పెండింగ్‌లో ఉండొచ్చు.

వృషభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. వ్యాపారంలో ఈరోజు మీకు హెచ్చు తగ్గులతో నిండి ఉంటుంది. మీరు ఇప్పటికీ మంచి లాభాలను పొందొచ్చు. పూర్వీకుల ఆస్తికి సంబంధించిన వివాదాన్ని గెలిచిన తర్వాత మీరు సంతోషంగా ఉంటారు. మీరు ఏదైనా సామాజిక విషయంలో సామరస్యాన్ని కొనసాగించాలి.

మిధున రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు చాలా విషయాల్లో అదృష్టం కలిసొస్తుంది. ఈరోజు మతపరమైన, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడానికి మీకు మంచి అవకాశం లభిస్తుంది. ఈ కారణంగా మీ కీర్తి ప్రతిచోటా వ్యాపిస్తుంది. కుటుంబసభ్యుల ఆరోగ్యం గురించి మీరు ఆందోళన చెందుతారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకునే అవకాశం ఉంటుంది.

కర్కాటక రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు ఆరోగ్య పరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. బయటి వ్యక్తులు మీకు ఏదైనా సలహా ఇస్తే, అది మీకు హాని కలిగిస్తుంది. కాబట్టి మీరు బయటి వ్యక్తుల నుండి సలహా తీసుకోకుండా ఉండాలి.

సింహ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు నాయకత్వ సామర్థ్యాలు పెరుగుతాయి. మీ ప్రేమ జీవితంలో జరుగుతున్న సమస్యల నుండి ఉపశమనం పొందుతారు. మీరు ఒకరినొకరు జాగ్రత్తగా చూసుకుంటారు. మీరు కొన్ని వ్యక్తిగత విషయాలలో సీరియ-స్‌నెస్‌ని మెయింటెయిన్ చేయాలి. అందరినీ వెంట తీసుకెళ్లడానికి ప్రయత్నించాలి.

కన్య రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా మంచి ఫలితాలొస్తాయి. మీ కష్టానికి తగిన ఫలితాలను పొందుతారు. ఉద్యోగులు కార్యాలయంలో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తారు. మీరు కొన్ని ముఖ్యమైన చర్చలలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

తులా రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో తెలివిగా ముందుకు సాగాలి. విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగమం అవుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం గురించి శుభవార్తలు వినిపిస్తాయి. మీ కుటుంబ సభ్యులతో కొంత సమయం గడుపుతారు.

వృశ్చిక రాశి ఫలితాలు.. సంతోషంగా ఉంటుంది. కుటుంబంలో ఏదైనా విషయానికి సంబంధించి ఏదైనా గందరగోళం ఉంటే, మీరు దాని నుండి కూడా బయటపడతారు. వ్యక్తిగత విషయాలపై పూర్తి దృష్టిని కొనసాగించాలి.

ధనస్సు రాశి వారి ఫలితాలు .. ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. వ్యాపారంలో ఒక ఒప్పందానికి సంబంధించి కొన్ని శుభవార్తలను వినొచ్చు. ప్రేమ జీవితాన్ని గడుపుతున్న వ్యక్తులు తమ ప్రియమైన వారి గురించి ఏదైనా విషయంలో కోపం తెచ్చుకోవచ్చు. సామాజిక సంబంధాలలో ఏదైనా సమస్య ఉంటే, అది కూడా ఈరోజు తొలగిపడుతుంది.

మకర రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారికి ఈరోజు చాలా ఉత్సాహంగా ఉంటుంది. మీ పిల్లలకు విలువలు, సంప్రదాయాలను బోధిస్తారు. ప్రతి ఒక్కరికీ గౌరవం ఇస్తారు. మీరు ఎవరికైనా వాగ్దానం చేస్తే, దానిని కచ్చితంగా నెరవేరుస్తారు. విద్యార్థులు కొత్త పనులు చేయడం మంచిది.

కుంభ రాశి వారి ఫలితాలు.. ఈ రాశి వారు ఈరోజు చాలా బాధ్యతాయుతంగా పని చేయాలి. మీ దీర్ఘకాలిక ప్రణాళికలు కొన్ని ఈరోజు ముందుకు సాగుతాయి. మీరు చేసే సృజనాత్మక పనికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది. మీరు వ్యక్తిగత విషయాలలో ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

మీన రాశి వారి ఫలితాలు .. ఈ రాశి వారికి ఈరోజు చాలా బిజీగా ఉంటుంది. మీ ఖర్చులు పెరగడం వల్ల మీరు ఆందోళన చెందుతారు. కొందరు ప్రత్యర్థులు కూడా మీపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నం చేస్తారు. విదేశాల నుండి దిగుమతి-ఎగుమతి వ్యాపారం చేసే వ్యక్తులు కొన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

రైతు,కౌలురైతులకు పచ్చిరొట్ట విత్తనాలు,పంటల విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు, వ్యవసాయ పరికరాలను 90 శాతం సబ్సిడీతో అందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు,కౌలురైతుల సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆ సంఘాల నాయకులు సోమవారం ధర్నా చేశారు.అనంతరం రెవిన్యూ శాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు,కౌలురైతుల సంఘాల నాయకులు.

-ఎ.కొండూరు,మే 27 (వార్తాప్రభ) :

పేద, మధ్య తరగతి వర్గాల వారికి ఆరోగ్యశ్రీ ఒక వరం

● **పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం**

విజయవాడ,మే 27 (వార్తాప్రభ) : పటమట లోని యాదవుల బజార్ లో కల పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించినట్లు హాస్పిటల్ అడ్వైజర్, మెడికల్ కౌన్సిల్ అఫ్ ఇండియా మాజీ మెంబెర్ డా. సి.ఎల్. వెంకట రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ సేవలు ను ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ ఐ.పి.ఎస్.అధికారి బి. వి . రమణ కుమార్, మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి. ఉదయలక్ష్మి ల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కావించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల వారికి డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ఒక వరం అని ప్రశంసించారు. నేటి నుండి పేద ప్రజలకు డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ద్వారా సూపర్ స్పెషాలిటీ సేవలు ఉచితంగా లభిస్తాయని, స్వతహాగా డా. పి.వి.ఆర్. చౌదరి హాస్పిటల్ ప్రారంభం నుండి అందరికి అందుబాటులో వైద్యసేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పి.వి.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో పేదవారి కొరకు తక్కువ వ్యయం తో వైద్యసేవలు అందిస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా లభ్యమయ్యే సేవలన్నీ ఇక నుండి ఉచితంగా పి.వి.ఆర్. లో ప్రారంభిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.ఆర్. చౌదరి తెలిపారు. ఈ కార్య క్రమంలో విజయ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ తట్టి అర్జున రావు మరో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ కు సంబంధించి ఎటువంటి నర్సింగ్ కేర్ సేవలను అందిస్తానని, సేవాతత్పరత కలిగిన డా. పి.వి.ఆర్. చౌదరి మంచి విజన్ కలిగిన డాక్టర్ అని అభినందించారు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలో వైద్యసేవలు అందిస్తున్న డా. పి.వి.ఆర్. చౌదరి అత్యాధునిక హాస్పిటల్ ప్రారంభించి, పేదలకు మంచి వైద్యం అంది ంచటం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సి. ఇ. ఓ, ప్రముఖ న్యూరో సర్జన్ డా. పువ్వాడ రామకృష్ణ ఆహ్వానితులకు స్వాగతం పలికారు. పి.వి.ఆర్. హాస్పిటల్ లో డా. వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ ప్రారంభ కార్యక్రమములో పలువురు రాజకీయ నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు.

భరోసా కే బ్రాండ్ మన బుడ్డయ్య

విస్సన్నపేట,మే 27 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో నరసాపురం గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ ముందుకు వచ్చే వ్యక్తి నరసాపురం గ్రామానికి చెందిన గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్న విషయం పరిసర ప్రాంత వాసులకు అందరికీ తెలిసిందే . కులమత రాజకీయాలకతీతంగా 30 సంవత్సరాలుగా ఎన్నికల ముందు అయినా ఎన్నికల తర్వాత అయినా రాత్రి అయినా పగలైనా ఎండొచ్చినా వానొచ్చినా చివరకు కరోనా కష్టకాలంలో సైతం భరోసా కె బ్రాండ్ అంబాసిడర్ గా ప్రజల మధ్యన ఉంటూ తమకు ఏ కష్టం వచ్చినా ఆయన చూసుకుంటాడులే అనే నమ్మకం ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుడ్డయ్య కేరాఫ్ అడ్రస్ అంటే ఎలాంటి అతిశయోక్తి కాదని చెప్పాలి. ఏ వ్యాధికి ఏ ప్రాంతంలో ఏ ఆసుపత్రికి తీసుకొని వెళ్లాలో తెలిసిన ఆయన తన సొంత పనులను సైతం పక్కనపెట్టి సంబంధిత ఆసుపత్రిలలో జాయిన్ చేయించి వైద్య ఖర్చులకు అపాన హస్తం అందించే మహోన్నత వ్యక్తి బుడ్డయ్య గొప్ప వరమనే చెప్పాలి.నరసాపురం గ్రామం హరిజనవాడకు చెందిన వెంపాటి నవీన్ లివర్ దెబ్బతినడంతో తిరువూరు ఆసుపత్రిలో జాయిన్ చేసి తానున్నానని భరోసా అందించడమే కాకుండా ఐదు వేల రూపాయలు చేతి ఖర్చులకు అందించడం జరిగింది. అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నీడలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విజన్ ను ముందుకు తీసుకు వెళుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందే ఉంటానన్నారు.

ఖాళీ సీట్ల కు ఈ నెల 29న స్పాట్ అడ్మిషన్ - బి.సుమిత్ర దేవి

విజయవాడ,మే 27 (వార్తాప్రభ) : ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ఈ నెల 29వ తేదీ బుధవారం ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కుంటముక్కలలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు స్పాట్ అడ్మిషన్స్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా గురుకుల విద్యాలయ సమన్వయ అధికారి బి.సుమిత్ర దేవి సోవ-ువారం తెలిపారు.జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలల్లో సీట్ల భర్తీ కొరకు ఇప్పటికే కౌన్సిలింగ్ నిర్వహించి మెరిట్ ఆధారం గా సీట్లను భర్తీ చేసి విద్యార్థులకు ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలకు సంబంధించి 5వ తరగతి లో ప్రవేశించే బాలికలకు బల్లిపర్రు గురుకుల పాఠశాలకు సంబంధించి ఎస్‌సి కేటగిరిలో 36, బిసి-సి కేటగిరిలో 10, బీసీ కేటగిరిలో 2, అలాగే మోటూరు గురుకుల పాఠశాలలో బిసి-సి కేటగిరిలో 5, బీసీ కేటగిరిలో 1, చల్లపల్లి గురుకుల పాఠశాలలో ఓసీ కేటగిరిలో 1, ఎస్‌టి కేటగిరిలో 1, బిసి-సి కేటగిరిలో 9 సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. జూనియర్ ఇంటర్ బాలికల ప్రవేశం కొరకు బల్లిపర్రు గురుకుల పాఠశాలలో ఎస్‌సి కేటగిరిలో 15, ఎస్టీ కేటగిరిలో 2, బిసి-సి కేటగిరిలో 10, బీసీ కేటగిరిలో 2, జగ్గయ్యపేట గురుకుల పాఠశాలలో ఎస్‌సి కేటగిరిలో 7, ఎస్‌టి కేటగిరిలో 2, బిసి-సి కేటగిరిలో 3 సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. పైన తెలిపిన సీట్లను భర్తీ చేసేందుకు గాను మే 29వ తేదీ ఉదయం 10 గంటలనుంచి కుంటముక్కల గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థినిలకు స్పాట్ అడ్మిషన్ కల్పిస్తామన్నారు.కౌన్సిలింగ్ లో పాల్గొనే విద్యార్థినిలు సంబంధించిన ధ్రువపత్ర ములతో కౌన్సిలింగ్ కు హాజరై స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని వినియోగించు కోవాలని సుమిత్ర దేవి కోరారు.

సమాజంలో ఆడపిల్ల అప్రమత్తంగా ఉండాలి

కాకినాడ,మే 27 (వార్తాప్రభ) : సమాజంలో ఇప్పుడిప్పుడే వయస్సులో ఎదుగుతున్న ఆడపిల్లలు చాలా అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యులు డా.సుష్మా, డా.అఖిలా, డాఅనూష పిలుపునిచ్చారు. స్థానిక అహోబిల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పిసిఓడి ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారుపై వ్యాఖ్యలు చేసారు. కాకినాడ నలుమూలల నుండి సుమారు 35 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ,ప్రస్తుత పరిస్థితుల్లో వయస్సు వేస్తున్న ఆడపిల్లలకు శరీరంలో జరుగుతున్న అనేక మార్పులు,ప్రతి నెల వచ్చే రుతుక్రమ సమయంలో వచ్చే సమస్యలు వంటి వీరికి వచ్చే అనే సమస్యలుపై వీరికి అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వీరు మాట్లాడుతూ, ఇటువంటి శరీర సమస్యలతో పాటు సమాజంలో స్త్రీలు పై జరుగుతున్న అనేక అకృత్యాలు ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు.ముఖ్యంగా వయస్సులో ఆడపిల్లపై మగవాడు వేసే చెయ్యి స్పర్శ యొక్క భావాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. ఆ స్పర్శ ప్రేమతో వేసాడా, అభిమానంతో వేసాడా, లేక ఇక ఎదైనా దురుద్దేశంతో వేసాడా అనే విషయాన్ని గుర్తించి, వారి నుండి దూరంగా ఉండాలన్నారు. మంచి యుక్త వయస్సులో ఉన్న ఆడపిల్లలను మగాళ్ళు అనేక రకాల ఆకర్షణలు చూపించి లొంగ దీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని డాక్టర్లు స్పష్టం చేశారు.అయితే అటువంటి ఆకర్షణలకు, ప్రలోభాలకు యువతి లొంగకుండా కఠినంగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. ఇక్కడ స్త్రీ అంటే ప్రకృతితో సమానమని ,ఆదిశక్తిగా స్త్రీని కొలిచే ఈ సమాజంలో యువతి తమ భవిష్యత్తుపై దృష్టి సారించి,సమాజానికి మంచి విద్యావంతురాలుగా మంచి గృహిణిగా,మంచి ఆర్థికవేత్తగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా.తురగా అనూష ,డా.రూపారావు, డా.రమ్య తదితరులు పాల్గొన్నారు

గొర్రె కాపరుల సమస్యలు పరిష్కరించండి..

● **గొర్రె కాపర్ల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పత్రం అందించిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, బేరి రామచందర్ యాదవ్ మరియు సంఘం నాయకులు**

హైదరాబాద్,మే 27 (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, గొర్రెల మేకల పెంపకం వత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారి బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, రెండో విడత గొర్రెల పంపిణీలో డీడీలు కట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న గొర్రె కాపరుల సమస్య పరిష్కారం కావడం లేదని వారి సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ పేద గొల్ల, కురుమలు కొందరు పుస్తెలు తాకట్టు పెట్టి, మరికొందరు అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి గొర్రెలు మేకలు పంపిణీ చేస్తారనే ఆశతో ప్రభుత్వానికి డీడీలు కట్టారన్నారు. గత ప్రభుత్వం వారికి రెండవ విడత లో గొర్రెలు మేకలు పంపిణీ చేయకపోవడమే గాక వారు కట్టిన డీడీలు సైతం తిరిగి చెల్లించకుండా వారిని కష్టాల్లోకి నెట్టారన్నారు. ఇట్టి ఆశావాహులకు ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ పేద కురుమ గొల్లలకు తొందరగా గొర్రెలు ఇప్పించాలి లేదా డీడీలు తిరిగి ఇప్పించాలి అని కోరడం జరిగింది. బీసీ ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ డీడీలు కట్టిన యాదవులకు, కురుమలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లి డీడీలు కట్టిన గొల్ల కురుమలకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం నాయకులు మంత్రి సీతక్క కి పుష్పగుచ్చం ఇస్తూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజు యాదవ్, మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా ఇన్ఛార్జ్ కాటవేణి మహేష్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ , బీసీ నాయకులు మరియు గొల్ల కురుమల సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

దుర్గారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాగిత

కృత్తివెన్ను,మే 27 (వార్తాప్రభ) : మండలం పాండ్రాక గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన సూదాబత్తుల దుర్గారావు కుటుంబ సభ్యులను పెడన నియోజకవర్గ జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం నాడు పరామర్శలో భాగంగా దుర్గారావు యొక్క అకాల మరణానికి సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకుని, ఓదార్చి,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో కృష్ణప్రసాద్ తో పాటు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అడ్వకేట్ కంచర్లపల్లి శ్రీనివాస్ రావు కు ఘన నివాళి

విజయవాడ, విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది కీ.శే. కంచర్లపల్లి శ్రీనివాసరావు కి బెజవాడ బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులు అర్పించింది. ఈరోజు హఠాత్తుగా మరణించిన కంచర్లపల్లి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసిన బార్ ప్రధాన కార్యదర్శి అరిగల శివరామ ప్రసాద్ (రాజ) మాట్లాడుతూ బార్ తరపున వారి కుటుంబానికి సానుభూతి తెలిపినట్లు తెలిపారు.హాలునందు జనరల్ సెక్రటరీ రాజా ఆధ్వర్యంలో జరిగిన సంతాపసభలో బార్ మాజీ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు మాట్లాడుతూ కంచర్లపల్లి శ్రీనివాసరావు కోర్టు కమీషనర్ గా నియమించబడి విధులలో వుండగా ఆయనపై పోలీసులు దౌర్జన్యం చేయగా బార్ 52 రోజులుపాటు ఉద్యమించిన సంగతి గుర్తు చేశారు. అజాత శత్రువుగా మంచి మిత్రునిగా, జూనియర్ న్యాయవాదులకు సలహాలు ఇచ్చి ప్రోత్సహించే వాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాకమూరి పూర్ణ,తగరం కిరణ్, రత్నాకర్ రెడ్డి,బూసి సతీశ్,వివేకానందమూర్తి, నిర్మల రాజేష్ తదితర న్యాయవాదులు పాల్గొని, కంచర్లపల్లి శ్రీనివాసరావు మృతికి సంతాపంగా మౌనం పాటించి నివాళులు అర్పించారు.

సాంప్రదాయ కళలకు నిలయాలు బాలకేంద్రాలు

నారాయణపేట మే 27 (వార్తాప్రభ ప్రతినిధి) భారతీయ సంస్కృతి సాంప్రదాయ కళలకు నిలయాలు బాలకేంద్రలని లయన్స్ క్లబ్ డిస్టిక్ చీఫ్ కో-ఆర్థినేటర్ శకుంతల ఆత్మ రాం ఏడికే దంపతులు అన్నారు సోమావారం బాలకేంద్రంలో వివిధ కళాంశాల లో శిక్షణ పొందుతున్న 60మంది చిన్నారుకు పరీక్ష ప్యాడ్ లతో పాటు స్నాక్స్ పంపిణి చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతు నేటి పోటీ ప్రపంచం లో కనుమరుగవుతున్న కళలకు బాలకేంద్రాలు జీవం పోస్తున్నాయని నృత్య సంగీతం తబలా గాత్రం సితార్ చిత్రాలేఖనం లో 60మంది చిన్నారులు శిక్షణ పొందడం అభినంద నీయం అని అన్నారు ఇకార్యక్రమంలో బాలకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా పని చేయాలి

జగిత్యాల మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి): పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా పని చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ అన్నారు..జగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆలిండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రారంభకులు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం అని ప్రారంభకులుగా నన్ను పిలిచినందుకు ఎంతో సంతోషమని ప్రెస్ క్లబ్ బుగ్గారం వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. పాత్రికేయులు ప్రజలకు - ప్రభుత్వాలకు వారధిగా నిస్వార్థం తో పని చేయాలన్నారు. సంఘాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా వార్తా కథనాలు ప్రచురించాలని సూచించారు. కొద్ది కాలంలోనే బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ కార్యాలయ ఏర్పాటు కు కృషి చేసిన నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన వేముల సుభాష్ మాట్లాడుతూ పత్రికలలో చిన్న పెద్ద అనేది ముఖ్యం కాదు వార్త ఎంత నిజాయితీగా ఉంది, ఉపయోగకరంగా ఉంది అనేది ముఖ్యం అని అన్నారు. ప్రజల సమస్యలను మా ప్రభుత్వ దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వస్తె వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు కొరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, తోటి జర్నలిస్టు మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

నూతన చట్టాలపై అవగాహన అవసరం!!

● నెలరోజులపాటు పోలీసు అధికారులకు శిక్షణ ● ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలి ● ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్

పెద్దపల్లి/ గోదావరిఖని: మే 27 (వార్తాప్రభ ప్రతినిధి) నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం పోలీస్ కమిషనరేట్ సెమినార్ హాల్లో పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.....జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు %-% 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రులకు దారి చూపిస్తున్న బేకరీలు!!

● తీయని మాటలు తప్ప నాణ్యత లేని స్వీట్ హౌసులు ● డాంబరును తలదన్నే నూనెలో సమోసాల తయారీ ● వడ్లకొండ మహేందర్, స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులు

పెద్దపల్లి/ గోదావరిఖని: మే 27 (వార్తాప్రభ ప్రతినిధి) పుట్టగొడుగుల్లా వెలస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ హౌజ్, బేకరీలు ఆసుపత్రులకు దారి చూపిస్తున్నవి అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్. తీయని మాటలు తప్ప నాణ్యత లేని స్వీట్ హౌసులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల కనీస పర్యవేక్షణ కరువైందని అసహనం వ్యక్తం చేశారు. డాంబరును తలదన్నే నూనెలో సమోసాలు తయారీ చేస్తూ వినియోగదారులకు విక్రయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. తయారుచేసామా, అమ్మినమా అని ఆలోచిస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఎవరూ కూడా ఆలోచన చేయడం లేదని ఇలాంటి సందర్భంలో ప్రభుత్వ ఫుడ్ సేఫ్టీ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఎంతగానో అవసరం ఉన్నదని అన్నారు. మొన్నటికి మొన్న బస్టాండ్ ప్రాంతంలో, నేడు ఎన్టీపీసీ ప్రాంతంలో, రేపు మరెక్కడో అని ప్రశ్నించారు. రామగుండంలో రోడ్డుకు ఇరువైపులా పదుల సంఖ్యలో కర్రీ పాయింట్స్, టిఫిన్ సెంటర్లు, బిర్యాని హౌసులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని అన్నారు. ఖచ్చితంగా ప్రభుత్వ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ చేసిన వారిలో ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య, కిరణ్, శ్రీనివాస్ ఉన్నారు.

గాలివానకు ఇటుకలు పడి మృతి చెందిన చిన్నారి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

● ప్రభుత్వానికి మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్. ● వ్యక్తిగత సహాయంగా లక్ష రూపాయలు అందజేత

శేరిలింగంపల్లి,మే 27 (వార్తాప్రభ) :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ హాఫిజ్ పేట్ లోగల సాయి నగర్ లో భారీ వర్షానికి ఓ ఇంటి మూడో అంతస్తులో గాలి వానకు రేకుల షెడ్డు ఎగిరిపోయి ఇటుకలు పడి మూడేళ్ల చిన్నారి సమద్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘటనస్థలానికి చేరుకుని అక్కడికి విచ్చేసినటువంటి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ,మియాపూర్ కార్పొరేటట్ ఉప్పలపాటి శ్రీకాంత్,హాఫిజ్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విన్నవించారు.

సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన వై వి సుబ్బారావు

నిజాంపేట విలేజ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం

కూకట్ పల్లి,మే27 (వార్తాప్రభ): బిఎస్ఎన్ఎల్ సీనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొంది సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో అటువైపు అడుగులు వేస్తూ ఎంతోమందికి సేవ చేస్తూ ముందుకు సాగారు వై వి సుబ్బారావు. దీనిలో భాగంగా వారు చేసిన సామాజిక సేవగాను డాక్టరేట్ రావడం పట్ల నిజాంపేట్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. నేడు నిర్వహించిన అభినందన సభలో వైబి సుబ్బారావును శాలువాతో ఘనంగా సత్కరించారు అసోసియేషన్ సభ్యులు వేదమూర్తి, వెంకటసుబ్బయ్య, నాగేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందికి సేవలందిస్తున్న వైవి సుబ్బారావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇలానే మరిన్ని సామాజిక సేవలు ఇలానే కొనసాగించాలని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుబ్బారావు కుటుంబ సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

వలిగొండ: మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన దేశబోయిన పరశురాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన దశదినకర్మకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,దేశబోయిన బాలస్వామి, సిరికొండ జహంగీర్,కొండం అశ్విన్ కుమార్,దేశబోయిన ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీతాదేవి మహిళగా రాజకీయ రంగంలో కొత్త వరవడి సృష్టించారు.

-శాసనసభ్యులు అరికేపూడి గాంధీ ఘన నివాళి

శేరిలింగంపల్లి,మే 27 (వార్తాప్రభ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు,విజయ డెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి సోమవారం ఉదయం గుండెపోటుతో స్వర్గస్తులైన విషయం తెలియగానే మాదాపూర్ లోని వసంత సిటీ లోని వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు,గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము,కె.ఎల్ నారాయణ తో కలిసి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ ఆమె పార్థివ దేహం పై పుష్ప గుచ్ఛం ఉంచి,శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియచేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీత దేవి మరణం చాలా బాధాకరం అని,ఆమె రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించారు అని,ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను అని,వారికి ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

జె మధుసూదన్ రెడ్డి కి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పరామర్శ

కూకట్ పల్లి, మే 26(వార్తాప్రభ): వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి సోదరుడు జె.మధుసూదన్ రెడ్డి ఆరోగ్యం బాగా లేనందున వివేకానంద నగర్ కాలనీలో "మన హాస్పిటల్" లో ఉన్నందున ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వచ్చి పురంధ రెడ్డితో మరియు మధుసూదన్ రెడ్డి కుమారులను కలిసి వారికి ధైర్యంగా ఉండండి మీ నాన్న త్వరలోనే ఆరోగ్యంగా కోలుకుంటాడని ఓదార్చారు. జె. పురందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డికి, భాస్కర్ రెడ్డికి ధైర్యం చెప్పుతూ డాక్టర్లతో మాట్లాడాను, త్వరలోనే మీ అన్న ఆరోగ్యంగా ఉంటారని, మీరు ధైర్యం ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, జి.భాస్కర రావు, కమిటీ సభ్యులు ఆర్ కార్తీక్ రావు, సూర్యనారాయణ, శ్రీధర్, ప్రసాద్, తాండవ కృష్ణ వెంకటేశ్వరరావు లు కూడా పరామర్శించి , త్వరలోనే ఆరోగ్యంగా కోలుకుంటారని తెలిపారు

ఘనంగా బీజేవైఎం నేత చంద్రప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

కూకట్ పల్లి, మే27 (వార్తాప్రభ): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా ఉపాధ్యక్షులు చంద్రప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివేకానందనగర్ కాలనీలోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ దుర్గాప్రసాద్ రావు, ప్రశాంత్ రావు, దినేష్, శేఖర్, వినయ్, అశోక్ సాగర్, సన్నీ, విక్కీ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, విజయవాడ

I.P. No. 77/2023

Between :-

అల్లూరి సత్యనారాయణ రాజు ... పిటిషనర్

మరియు

1). B.H. బాలక్రిష్ణంరాజు వగైరాలు ... రెస్పాండెంట్స్

To,
నాళ్ళ వెంకటేష్,
S/o. (లేటు) N. మార్కండేయ,
హిందువు, వయస్సు : 48 సం.లు.,
షాపు నెం. 15-2-730,
ఉస్మాన్‌గంజ్, బేగంబజార్,
హైదరాబాద్. ... 2వ రెస్పాండెంట్

పై నెంబరు పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు 2వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 21/06/2024వ తేదికి వాయిదా వేసినారు. కావున పై కోర్టులో, పై తేదీన 2వ రెస్పాండెంట్ ఉదయం 10-30 గం. లకు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి ఏమైన ఆక్షేపణలు ఉన్న ఏడల తెలుపుకోవలెను. లేని ఏడల మీ పరోక్షమున ఈ I.P. తీర్మానించ బడునని తెలియజేయటమైనది.

కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం
వాయిదా : 21-06-2024

ఇట్లు
T.V.L. KIRANMAI
B. BHUVANCHANDRA REDDY
ADVOCATES
S.N. PURAM, VIJAYAWADA-11
27-5-2024

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 132/2023

Between :-

యార్లగడ్డ వెంకట కృష్ణారావు ... వాది

మరియు

ఆరేపల్లి నాగ రేవతి ... ప్రతివాది
W/o. ఏడుకొండల ప్రసాద్,
ప్రైవేట్ ఉద్యోగం, నివాసం : డోర్ నెం. 15/551-20-2, శ్రీనివాసనగర్ కాలనీ, మచిలీపట్నం, క్రిష్ణా జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 20-06-2024నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది : 20-06-2024

(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
Ch. గోపీకృష్ణ
వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.
24-05-2024.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL: CUM : PRINCIPAL DISTRICT JUDGE : KRISHNA : AT MACHILIPATNAM
M.V.O.P. No. 67 OF 2023

BETWEEN :
Katta Veera Venkateswara Rao ... Petitioner/Claimant
AND
1). S.P. Naik @ S. Parameswara Naik, Driver of APSRTC Bus AP.16Z 0493
2). Andhra Pradesh State Road Transport Corporation, Represented by its Vice Chairman & Managing Director ... Respondents

To, **Respondent No. 1** :
S.P. Naik @ S. Parameswara Naik, S/o. Kabeer Das, Driver of APSRTC Bus AP 16Z 0493, R/o. D.No. 27-33-26, Governorpet, Vijayawada,

పై నెంబరు O.P. లో 1వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 18-06-2024నకు వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది : 18-06-2024

(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
Mohammed Rafi
Advocate for Petitioner/ Claimant
Machilipatnam.
27-05-2024

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL: CUM : PRINCIPAL DISTRICT JUDGE : KRISHNA : AT MACHILIPATNAM
M.V.O.P. No. 68 OF 2023

BETWEEN :
1). Chitturi Ayyappa Venkata Naveen
2). Chandana Phani Priyanka ... Petitioners/Claimants
AND
1). S.P. Naik @ S. Parameswara Naik, Driver of APSRTC Bus AP.16Z 0493
2). Andhra Pradesh State Road Transport Corporation, Represented by its Vice Chairman & Managing Director ... Respondents

To, **Respondent No. 1 :**
S.P. Naik @ S. Parameswara Naik, S/o.Kabeer Das, Driver of APSRTC Bus AP 16Z 0493, Resident of D.No. 27-33-26, Governorpet, Vijayawada,

పై నెంబరు O.P.లో 1వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 18-06-2024నకు వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది : 18-06-2024

(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
Mohammed Rafi
Advocate for Petitioners/ Claimants
Machilipatnam.
27-05-2024

In the Court of the II Addl. Senior Civil Judge At Vijayawada
I.P. No. 84/2023

Between :-
Chimmirala Ravi ... Petitioner
And
Bompalli Yacob & Others ... Respondants

To
Respondant No. 3 :
Nagulla Basavamma, W/o. Name Not Know, R/o. Plot No. 1660, Kandrika, NSC Bose Nagar, Vijayawada - 520015.

పై నెంబరు Insolvent Petition ను పిటీషనర్, రెస్పాండెంట్సుపై Insolvent గా declare చేయమని దాఖలు చేసుకొని యున్నారు. సదరు పిటీషన్‌లో 3వ రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టు వారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. **27-06-2024వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు** 3వ రెస్పాండెంటు స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
(సం).
A. Subrahmanyeswara Rao
Advocate for Petitioner
Suryaraopet, Vijayawada-2
27-5-2024

ఎడిటోరియల్

కాపు దిగ్గజాలు పెదవి విప్పరేమి !?

గోదావరి జిల్లాలకు చెందిన ఇద్దరు కాపు దిగ్గజాలు పెదవి విప్పడం లేదు. ఆ ఇద్దరూ ఎన్నికల వేళ చేసిన హడావుడి ఒక స్థాయిలో ఉంది. ఒకరు టీడీపీ కూటమికి మద్దతుగా నిలిస్తే మరొకరు వైసీపీలో చేరి ఆ పార్టీ విజయానికి తన వంతుగా పనిచేశారు. వారే మాజీ మంత్రులు కాపు నేతలు అయిన చేగొండి హరి రామజోగయ్య అలాగే ముద్రగడ పద్మనాభం.పోలింగ్ ముగిసి రెండు వారాలు దాటినా ఈ ఇద్దరు నేతలూ పెదవి విప్పడం లేదు. టీడీపీ కూటమిదే అధికారం అని చేగొండి నుంచి ప్రకటన రాలేదు. అలాగే పిఠాపురంలో పవన్ ఓటమి ఖాయమని ముద్రగడ పోలింగ్ జరిగిన రెండు మూడు రోజుల తరువాత అయినా స్టేట్మెంట్ ఇస్తారనుకుంటే అదీ లేదు.ఇక్కడ ముద్రగడ ప్రకటన కోసం అంతా ఎందుకు ఎదురుచూస్తున్నారు అంటే ఆయన పవన్ ఓటమిని బలంగా కోరుకున్నారు. పవన్ ని ఓడించకపోతే తన పేరుని పద్మనాభరెడ్డిగా మార్చుకుంటాను అని ఒక పెను సవాల్ చేశారు. మరి అంతలా పంతం పట్టిన పెద్దాయన దానికి తగినట్లుగా పోలింగ్ సరళి జరిగిందని చెబుతూ ప్రకటన చేస్తారు అని ఆశించిన వారిని నిరాశ తప్పలేదు. అంతే కాకుండా ఏపీలో వైసీపీ ప్రభుత్వమే వస్తుందని ఆయన గట్టిగా ఎన్నికల ముందు చెప్పారు. ఆనక మాత్రం సైలెంట్ అయ్యారు.దీంతో ఇది వైసీపీలోనూ రాజకీయ వర్గాలలోనూ చర్చగా సాగుతోంది. మరో వైపు చేగొండిదీ అదే తీరుగా ఉంది. ఆయన ఎన్నికల ప్రచారానికి ముందు నుంచే లేఖల ద్వారా సలహా సూచనలు చేస్తూ వచ్చారు. పోలింగ్ దగ్గర పడే కొద్దీ కూడా తన ఆలోచనలను పంచుకుంటూ వచ్చారు. మరి ఆయన ఆలోచనలకు అనుగుణంగా పోలింగ్ జరిగి కూటమి అధికారంలోకి రానుందా అన్నది చూడాలి. ఇక పవన్ కి ఉప ముఖ్యమంత్రి హోం మంత్రిత్వ శాఖతో ఇవ్వాలని ఆయన గతంలో కోరారు.ఇపుడు ఎందుకో సైలెంట్ అయ్యారు. ఒక వైపు నారా లోకేష్ ప్రాధాన్యత టీడీపీలో పెంచడానికి కొందరు నేతలు డిమాండ్లు చేస్తూ ప్రయత్నాలు చేస్తూంటే చేగొండి పవన్ కోసం ప్రకటనలు ఎందుకు చేయడం లేదు అన్న చర్చ ఉండనే ఉంది. ఇవన్నీ పక్కన పెడితే రాజకీయంగా అర్ధ శతాబ్దానికి పైగా అనుభవం గడిచిన ఈ భీష్మాచార్యుడు ఏపీలో జరిగిన పోలింగ్ దాని సరళి మీద తనదైన విశ్లేషణ చేస్తారని అంతా ఎదురుచూసారు. కానీ అది కూడా జరగలేదు. మరి ఆయన మనసులో ఏమి ఉందో తెలియడం లేదు అని అంటున్నారు అటు ముద్రగడ, ఇటు చేగొండి మౌన ముద్రలోనే ఉండిపోవడం వెనక కారణాలు ఏమిటి దాని వెనక వ్యూహాలు ఉన్నాయా అన్న చర్చ సాగుతోంది. ఇపుడే ఎందుకు అని వారు ఆగారా లేక కౌంటింగ్ తరువాత తమ గొంతులు విప్పుతారా అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా గోదావరి రాజకీయం ఒక్కసారిగా చప్పబడిపోయింది అని అంటున్నారు.

రాష్ట్ర మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి మృతి రాష్ట్రానికి కృష్ణా మిల్క్ యూనియన్ కి తీరని లోటు

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీమతి యెర్నేని సీతాదేవి మృతి యావత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి,ఇటు కృష్ణా మిల్క్ యూనియన్ కి తీరని లోటు అని, ఆమె మృతి పట్ల కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు పాలక వర్గము తరపున వారి కుటుంబమునకు ఓ ప్రకటన లో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి విద్య శాఖ మంత్రిగా, రెండు పర్యాయాలు శాసన సభ్యురాలుగా విశిష్ట సేవలు అందించారని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ కొనియాడారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యురాలు గా సీతా దేవి గత 15 సంవత్సరాలుగా కృష్ణా మిల్క్ యూనియన్ కు విశిష్ట సేవలు అందిస్తూ యూనియన్ ప్రగతిలో చెరగని ముద్ర వేసారని ఈ సందర్భముగా స్మరించుకున్నారు.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని యావత్ కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులు ప్రార్థిస్తున్నారని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఈ సందర్భముగా తెలిపారు.

ఎన్నికల నిబంధనలు ప్రకారం జూన్ 4 న ఓట్ల లెక్కింపు కి అన్ని రకాలుగా సిద్ధం

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్నికల కమిషనర్ నిబంధనలు పాటిస్తూ జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు వివరించారు. అన్ని రాష్ట్రాల సిఇవోలు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లాల ఎన్నికల అధికారులతో సోమవారం ఢల్లీ నుండి ఎలక్షన్ కమీషనర్లు జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సందు తో కలసి ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపుకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు.నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్‌లు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటిస్తూ చేస్తున్న ఏర్పాట్లను ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు వివరించారు.

విజయవాడ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో (జక్కంపూడి కాలనీలో)కార్డన్ సెర్చ్

● పోలీసుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్న ఇటీవల ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనల నీలి నీడలు ● ఎన్నికల్లో పోటీ చేసిన రాజకీయ పార్టీల అభ్యర్థుల మానసిక ఆందోళనలు ఎలా వున్నా..... ● రాను రాను పోలీసుల్లో పెరుగుతున్న బాధ్యతతో కూడుకున్న ఆందోళనలు

(యేమినేని వెంకట రమణ)

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈ నెల 13 న జరిగిన ఎన్నికల ఫలితాలు రానున్న జూన్ 4 న ఈ వి ఎమ్ బాక్షులు బద్దలై ఎవరికి ,ఏ పార్టీకి బంపరాఫర్ ఇవ్వనుందో నని ఓ పక్కన పోటీల్లో వున్న అభ్యర్థులు గుండెదడ ఎక్కువవుతోంది.అలాగే ఎన్నికల్లో జరిగిన అవాంచనీయ సంఘటనలు గుణపాఠం గా అధికారులు, పోలీసులు రేయింబవళ్లు శాంతిభద్రతల పర్యవేక్షణ, సంరక్షణ కోసం నిర్విరామంగా కాలికి బాలపాలు కట్టుకొని క్షేత్రస్థాయిలో అసాంఘిక శక్తులు వేటలో తలమునకలై అలుపెరగని గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో జరిగిన రాష్ట్రంలో అవాంచనీయ ఘటనల నీలి నీడలు పోలీసులు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. అందుకే ఒక్కసారి జల్లెడ పట్టిన ప్రాంతాల్లో అశ్రద్ధ చేయకుండా అదే ప్రాంతాల్లో పదే పదే గాలింపు చర్యలు చేపడుతున్నారు. వారి శ్రమ ఫలించి పాత నేరస్తుల జాడ బయట పడుతోంది.ఎన్నికల్లో పోటీ చేసిన రాజకీయ పార్టీల నాయకులు మానసిక ఆందోళనలు ఎలా వున్నా.....పోలీసుల బాధ్యతతో కూడుకున్న ఆందోళనలు పెరుగుతున్నాయి.విజయవాడ నగర శివారు జక్కంపూడి జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీలో సోమవారం ఉదయం 5 గంటల నుంచి పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు.. ఆరు బృందాలుగా విడిపోయి కాలనీలోని నాలుగు బ్లాకులను క్షుణ్ణంగా పరిశీలించారు..ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ తిప్పా గణేష్ మాట్లాడుతూ.....ఎన్నికల కౌంటింగ్ కార్యక్రమం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత ఏర్పాటులో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని,ఈ తనిఖీల్లో ఐదుగురు సస్పెక్ట్ షీట్ ఉన్న వాళ్ళను గుర్తించామని ప్రకటించారు.విజయవాడ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ మరియు సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని అభ్యర్థుల గెలుపు ఓటమిలపై పై పందాలు కట్టినా,కౌంటింగ్ రోజు అల్లర్లు సృష్టించినా కఠినమైన చర్యలు ఉంటాయని గణేశ్ హెచ్చరించారు.పోలింగ్ రోజు పోలీసులకు ప్రజలు ఎలా సహకరించారో.. కౌంటింగ్ రోజు కూడా అలాగే సహకరిస్తారని కోరుకుంటున్నామనిఈ కార్డాన్ అండ్ సెర్చ్ లో బాగంగా 5 ఆటోలు ,18 ద్విచక్ర వాహనాలు ,ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసామని " ఈ సందర్భంగా సీఐ గణేష్ తెలిపారు.. ఈ నిర్బంధ తనిఖీల్లో టూ టౌన్ సీఐ గణేష్ , వన్ టౌన్ సీఐ దుర్గాశేఖర్ రెడ్డి మరియు ఎస్ ఐ లు రాజ నరేంద్ర, రామాచారి మరియు పిఎస్ కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలావుండగా నగరానికి దూరంగా ఉన్న ఈ జక్కంపూడి కాలనీ పై తాము ప్రత్యేక దృష్టి సారించామని, అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా ఎవ్వరైనా సంచరించినా వెంటనే 100 కి ఫోన్ ద్వారా గాని పి లేదా తన ఫోన్ నెంబర్ 9440627083 నెంబర్ కి గాని వెంటనే సమాచారం అందించాలని స్థానికులకు సి ఐ తిప్పా గణేష్ సూచించారు

ఓట్ల లెక్కింపు సమయంలో మూడు అంచెల భద్రత!!!

మచిలీపట్నం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం లోని జిల్లా ఖజానా స్ట్రాంగ్ రూమ్ నుండి మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం సంబంధించి పోలైన 21,139 పోస్టల్ బ్యాలెట్ లను భద్రపరిచిన 33 ట్రంకు పెట్టెలను ప్రత్యేక వాహనంలో జిల్లా ఎన్నికల అధికారి, డిఆర్ఓ, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సమక్షంలో కృష్ణ విశ్వవిద్యాలయానికి గట్టి పోలీసు బందోబస్తు నడుమ తరలించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా ఒక ప్రత్యేక వాహనాన్ని పోస్టల్ బ్యాలెట్ వాహనం వెంబడి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వచ్చే జూన్ 4వ తేదీన కృష్ణా విశ్వవిద్యాలయంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు ఇందులో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం మొదటి రాండమైజేషన్ ద్వారా సిబ్బందిని నియమించామని, నాలుగు బ్యాచులుగా విభజించి ఈరోజు సోమవారం, మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. మొదటి విడత శిక్షణ తరగతులను సోమవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నామన్నారు. మరలా రిటర్నింగ్ అధికారుల సమక్షంలో రెండోసారి రాండమైజేషన్ ద్వారా రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తామన్నారు. ఓట్ల లెక్కింపుకు కావలసిన సామాగ్రినంత ఇప్పటికే సిద్ధం చేసుకున్నామన్నారు.పోటి చేస్తున్న అభ్యర్థులతో సమన్వయం చేసుకొని వారికి అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి తన కౌంటింగ్ హాల్ వద్ద పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు కోసం 14 టేబుళ్ళు ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఒక్కో శాసనసభ నియోజకవర్గంలో వారికి నమోదైన పోస్టల్ బ్యాలెట్ ల సంఖ్యను బట్టి రెండు నుంచి 8 టేబుళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొదట 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో మొదలవుతుందన్నారు. అనంతరం 8-30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు మ ప్రారంభమవుతుందన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఓట్ల లెక్కింపు పూర్తయ్యలోగా పోస్టల్ బ్యాలెట్లు ఓట్ల లెక్కింపు కూడా పూర్తవుతుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల స్థితిగతులను పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి తరపు ఏజెంట్లు పరిశీలించేందు కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అక్కడి నుండి సీసీ కెమేరాల ద్వారా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఇప్పటికే మూడు పర్యాయాలు పోటీ చేస్తున్న అభ్యర్థులను స్ట్రాంగ్ రూముల దగ్గరికి తీసుకువెళ్లి భద్రత ఏర్పాట్లను చూపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, పోస్టల్ బ్యాలెట్ మడల్ అధికారి షాహిద్ బాబు జనసేన, వైఎస్ఆర్సిపి, ఐ ఎన్ సి, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల ప్రతినిధులు గరికపాటి సాంబశివరావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, కోక ఫణిభూషణ్, కే జగదీష్ ఇండిపెండెంట్ అభ్యర్థులు గూడవల్లి వెంకట కేదారేశ్వర రావు, దామోదర్, ధణేకుల గాంధీ తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఖాళీ సీట్లకు ఈ నెల 29న స్పాట్ అడ్మిషన్స్

జిల్లా సమన్వయ అధికారి బి. సుమిత్ర దేవి

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో డాక్టర్ బి.ఆర్. ఆంబేద్కర్ గురుకుల పాఠశాల / కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ఈ నెల 29వ తేదీ బుధవారం జి. కొండూరు మండలం కుంటముక్కలలో గల డాక్టర్ బి.ఆర్. ఆంబేద్కర్ గురుకుల పాఠశాల నందు స్పాట్ అడ్మిషన్స్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా గురుకుల విద్యాలయ సమన్వయ అధికారి బి. సుమిత్ర దేవి సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. ఆంబేద్కర్ గురుకుల పాఠశాల / కళాశాలల్లో సీట్ల భర్తీ కొరకు ఇప్పటికే కౌన్సిలింగ్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లను భర్తీ చేసి విద్యార్థులకు ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలకు సంబంధించి 5వ తరగతిలో ప్రవేశించే బాలికలకు బల్లిపర్రు గురుకుల పాఠశాలకు సంబంధించి ఎస్సి కేటగిరిలో 36, బిసి-సి కేటగిరిలో 10, బీసీ కేటగిరిలో 2, మోటూరు గురుకుల పాఠశాలలో బిసి-సి కేటగిరిలో 5, బీసీ కేటగిరిలో 1, చల్లపల్లి గురుకుల పాఠశాలలో ఓసీ కేటగిరిలో 1, ఎస్టి కేటగిరిలో 1, బిసి-సి కేటగిరిలో 9 సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. జూనియర్ ఇంటర్ బాలికల ప్రవేశం కొరకు బల్లిపర్రు గురుకుల పాఠశాలలో ఎస్సి కేటగిరిలో 15, ఎస్టీ కేటగిరిలో 2, బిసి-సి కేటగిరిలో 10, బీసీ కేటగిరిలో 2, జగ్గయ్యపేట గురుకుల పాఠశాలలో ఎస్సి కేటగిరిలో 7, ఎస్టి కేటగిరిలో 2, బిసి-సి కేటగిరిలో 3 సీట్లను భర్తీ చేయవలసి ఉందన్నారు. పైన తెలిపిన సీట్లను భర్తీ చేసేందుకు గాను 29వ తేదీ ఉదయం 10 గంటలనుండి కుంటముక్కల గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థినిలకు స్పాట్ అడ్మిషన్ కల్పిస్తామన్నారు. కౌన్సిలింగ్ లో పాల్గొనే విద్యార్థినిలు సంబంధించిన ధ్రువపత్రములతో కౌన్సిలింగ్ కు హాజరై స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని వినియోగించుకోవాలని సుమిత్ర దేవి ఆ ప్రకటనలో కోరారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శివైక్యం

హెల్మెట్ ధరించి ఉంటే యమగండం నుంచి ప్రజా రక్షణభటునకు ప్రాణప్రాప్తి సిద్ధించేదేమోనన్న ఆశాభావాన్ని వ్యక్తంచేస్తున్న ప్రజలు....

గుంటూరు మే 27 (వార్తాప్రభ ప్రతినిధి):- విధి ఎవరిని ఏ క్షణాన ఏవిధంగా దీవించగలదో ఎవ్వరు ఊహించెదరు... అట్లాగే సార్వత్రిక ఎన్నికలు కారణంగా ఏదోక మారుమూలన నిత్యం అలజళ్ళతో కొట్టుమిట్టాడుతూ నవా లక్ష కారణాలతో అసాంఘిక కార్యకలాపాలతో పెట్రేగిపోతున్న మాచర్ల పట్టణంలో ప్రజా భద్రతా బందోబస్తు విధులను ముగించుకొని గుంటూరు పట్టణంలోని కొండా వెంకటప్పయ్య కాలనీ ఎదురుగా ఉన్న జోసఫ్ కాలనీలో నివాసముంటున్న తన కుటుంబ సభ్యులతో ఆహ్లాదాన్ని పంచుకొని సోమవారం తెల్లవారుజామున ఏదో తన వ్యక్తిగత పనిపై బయటకు వెళ్ళే క్రమంలో విధి వెక్కిరించి తాను పనిచేస్తున్న గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉమేగ హాస్పిటల్ ఏరియాలో గల మెయిన్ రోడ్ పై వేసిన స్పీడుబ్రేకర్ పై జీబ్రా లైనులను సరిగ్గా అమర్చకపోవటం మూలంగా అరకొరగా వెలుగుతున్న విద్యుత్ కాంతుల నడుమ రోడ్డుపై అతి పోకడ వేగాన్ని అరికట్టే నిమిత్తమై వేసిన స్పీడు బ్రేకర్ అగుపించక రోడ్డు ప్రమాద బారిన పడి నిండు జీవితాన్ని ఉన్న పళంగా వదిలి అనంతలోకాలకు వెళ్ళిపోయిన ఉదంతం చోటు చేసుకున్న వైనం... వివరాల్లోకి వెళ్ళితే గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పి.సి నెంబర్ 8331 పిల్లి సునీల్ బాబు దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో కాలధర్మం చెందారు. తనువు చాలించన ట్రాఫిక్ కానిస్టేబుల్ పిల్లి సునీల్ బాబుకు భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. విధులు నిర్వాహణలో ఎంతో హుషారు తనాన్ని వ్యక్తం చేయటంతో పాటుగా అందరికి తలలో నాలుకగా మెదిలే సునీల్ బాబు అర్ధాంతరంగా హఠాన్మరణంతో ట్రాఫిక్ పోలీసుల మధ్య సహచరుడు లేకపోవటంతో భావోద్వేగానికి లోనై చెమ్మగిల్లిన కళ్ళతో దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దివికెగిన పిల్లి సునీల్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా మనోధైర్యాన్ని ప్రసాదించాలని యావత్ ట్రాఫిక్ పోలీస్ శాఖ వారు కోరుతున్నట్లు తెలిపారు.

భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన

చేజర్ల మే 27 (వార్తాప్రభ) మండలంలోని పాడేరు వావిలేరు గ్రామాలలో భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన కలిగే విధంగా పీఎం ప్రణమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేంద్రియ ఎరువులతో భూసారం పెంచుకోవాలని మరియు రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి వుఖ్యం శశిధర్ రైతులకు వివరించారు.అలాగే జీవన ఎరువులు అజోల్లా అజటోబాక్టర్ అజోస్పైరిల్లం వంటివి కూడా వాడుకోవాలని తెలిపారు.చౌడు భూములను జిప్సంతో మరియు ఆమ్ల నేలలను సున్నముతో బాగు చేసుకోవచ్చని తెలిపారు.అలాగే పచ్చిరొట్ట విత్తనాలు జీలగ జనము పిల్లిపెసరలు 50 శాతం రాయితీతో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు వీఏఏ సూర్యనారాయణ కౌసల్య పాల్గొన్నారు.

డేగపూడిలో భూసార పరిరక్షణ పై రైతులకు అవగాహన

పొదలకూరు మే 27 (వార్తాప్రభ) మండలములోని డేగపూడి గ్రామము నందు భూసార పరిరక్షణ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది.భూసార పరీక్షలు చేయించుకుని నివేదిక ఆధారంగా సూచించిన మోతాదు మేరకే పంటలకు ఎరువులు వినియోగించాలని తెలిపినాము. భూమిలో సేంద్రియ ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు అనగా జీలుగలు జనుములు పిల్లిపేసర్లువంటి విత్తనాలు 50% రాయితీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు తీసుకుని పంట పొలాలలో సాగుచేసుకుని భూసారాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరము వుందని మండల వ్యవసాయ అధికారి యు.గీతా కుమారి తెలియచేసినారు.ఈ కార్యక్రమమునకు డేగపుడి గ్రామ రైతులు పాల్గొన్నారు.

తాగునీటి పైపు లైన్ లీకేజీతో వృధాగా పోయిన తాగునీరు

కళ్యాణదుర్గం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని కురాకులతోట గ్రామం వద్ద సోమవారం శ్రీరామిరెడ్డి తాగునీటి పైపు లైన్ పగిలి నీరు వృధాగా వెళుతూ కాలువను తలపించేలా ప్రవహించింది. పట్టణానికి శ్రీరామిరెడ్డి తాగునీరే ప్రధానంగా అందుతోంది. నీరు లీకేజీ అవ్వడం వల్ల ఆ ప్రాంతమంతా గుంతలు ఏర్పడ్డాయి. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి లీకేజీని అరికట్టాలని, తాగు నీరు సరఫరా చేయాలని పట్టణ ప్రజలు కోరారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ మెహతాబ్

చేజర్ల మే 27 (వార్తాప్రభ) మండలంలోని తూర్పు ఖమ్మంపాడు ఉపకేంద్రములో 104 వాహనం ద్వారా రోగులకు చీరల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి మెహతాబ్ సోమవారం వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువగా షుగర్ బీపీ నొప్పులు ఉన్న రోగులను పరీక్షించారు. విటమిన్లు ఖనిజలవనాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవా లని ఆమె రోగులకు సూచనలు ఇచ్చారు. షుగరు బీపీ పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించారు.సుమారు 58 మంది రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రయ్య మస్తానమ్మ ఏఎన్ఎం పద్మ ఆశ వరలక్ష్మి తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన చంద్రారెడ్డిని పరామర్శించిన బిజెపి నాయకులు

అనుమసముద్రంపేట మే 27 (వార్తాప్రభ) మండలంలోని పెద్ద అబ్బీపురం తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతగుంట చంద్రారెడ్డిని జిల్లా బీజేపీ కమిటీ సూచన మేరకు అనుమసముద్రంపేట బీజేపీ మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి జనరల్ సెక్రటరీ పెంట్యాల వెంటేశ్వర్లు నాయుడు పేట టౌన్ బీజేపీ నాయకులు నీలం వీరబ్రహ్మం మరియు పెద్ద అబ్బీపురం పంచాయతీ బీజేపీ అధ్యక్షులు పందిటి బాబు బీజేపీ కార్యకర్తలు సోమవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షులు చెంచులు రెడ్డి మాట్లాడుతూ స్థానిక టీడీపీ నాయకులు మాధవరెడ్డి ప్రజాభిమానం చూచి ఊర్వలేక దాడులు చేయడం పిరికి పందచర్య అని తెలిపారు.వైసిపి అల్లరి మూకల దాడిలో గాయపడిన చంద్రారెడ్డిని కలసి సంఘీభావం తెలిపారు. పోలీసులు తగుచర్యలు తీసుకుని మరళా ఇటువంటి దాడులు జరగకుండా మండలంలో ఉండే ప్రతి గ్రామ నాయకులకు తగు సూచనలు చేయాలని కోరారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మంది వ్యక్తులుకు జైలు, జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం 1వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 30 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ , ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్ష మరియు మిగిలిన 2 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ శ్రీ పి.హెచ్.డి. రామకృష్ణ తెలియజేశారు.

వడాలి గ్రామంలో ఘనంగా శ్రీ అమ్మన్నతల్లి సంబరాలు.

ముదినేపల్లి మే 27 (వార్తా ప్రభ) మండలంలోని వడాలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ అమ్మన్నతల్లి ఆలయ సంబరాలు ఆలయ కమిటీ చైర్మన్ పరసా ఏడుకొండలు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రథమంగా అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించగా భక్తులు భారీ ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సంబరం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పెడన టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర గౌడ్ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్య, పరసా వీర్రాజు, వీరమల్లు నరసింహారావు లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పరసా ఏడుకొండలు మాట్లాడుతూ పరసా వారి ఇలవేల్పు శ్రీ అమ్మన్నతల్లి సంబర మహోత్సవాలు 3 ఏళ్లకు ఒక్కసారి అంగరంగ వైభవంగా జరుపుతామన్నారు. కార్యక్రమంలో పరస గంగాధర్ రావు, బాపనయ్య,లక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి పచ్చి అబద్ధాల కోరు

- హత్యాయత్నం చేయించి అడ్డంగా బుక్కయ్యాడు
- మహిళలకు ఏ మాత్రం గౌరవం ఇవ్వని వ్యక్తిత్వం
- మీడియా సమావేశంలో పులివర్తి నాని ధ్వజం

చంద్రగిరి : మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే, తుమ్మలగుంట అపరిచితుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పచ్చి అబద్దాల కోరని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ధ్వజమెత్తారు. నన్ను హతమార్చేందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, సోదరుడు రఘునాథ్ రెడ్డి, జెడ్పీటీసీ భర్త భాను కుమార్ రెడ్డి కుట్ర పన్ని అడ్డంగా బుక్కయ్యారని అన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం చెవిరెడ్డి మీడియా సమావేశంలో పోలీసులు, జడ్జీలు అవసరం లేని విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. నానిపై దాడి చేయడానికి రాలేదని చెప్పాడు. మరి ఈ వీడియోలో దృశ్యాలు నిజం కావా ? రామచంద్రాపురం జెడ్పీటీసీ ప్రెస్ మీట్ లో ఏమి చెప్పారో అదే స్క్రిప్ట్ ఎమ్మెల్యే చదివారు. దాడి చేయించి కూడా ఎమ్మెల్యే అబద్దం చెపుతున్నాడు. నానిపై హత్యాయత్నం జరగలేదు అని అపరిచితుడు అన్నాడు.. ఇదిగో సాక్ష్యం.. గొడవలకు నాని కారణమని అన్నాడు. నామినేషన్ రోజు నుంచి రెచ్చగొడుతూనే ఉన్నారు. సంయమనం పాటించాలని కార్యకర్తలకు సూచించాను. ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ జెండాను వైసీపీ మూకలు కిందపడేసి తొక్కడంతో ఘర్షణ జరిగింది. కారులో ఉన్న నా కోడలు, కుమార్తె పై దాడి చేయడానికి ప్రయత్నించారు. అదే రోజు 20 మందిపై కేసులు పెట్టించావు. 2019లో ఎప్రిల్ 12వ తేదీన తుమ్మలగుంటలి నా భార్య పై దాడి చేయించావు. ఒంగోలులో మహిళా విఆర్వో ను బెదిరించావు. మహిళలు గురించి నువ్వు నీతులు చెప్పడం హాస్యాస్పదం. సమ్మెటతో దాడి చేసిన తర్వాత ఏర్పడ్డ గాయాలు ఇవిగో.. అంటూ ఆధారాలను బయటపెట్టారు. సిట్ అధికారుల విచారణకు వెళ్లినప్పటి వీడియో చూపించి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నావు. నాని ధైర్యంగా ఉండాలని అన్నావు.. నా ధైర్యం నీ గుండెకు తెలుసు. ఇసుక మాఫియా కారణంగా ఓ విద్యార్థి మృతి చెందడం,, దొంగ ఓట్లు తొలగించాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట రెండు సార్లు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టాను. దీక్షను భగ్నం చేయడానికి ఎస్సీలను అడ్డం పెట్టుకున్న నీచ సంస్కృతి నీది.. దీక్ష కొనసాగించడానికి, ప్రజల సంక్షేమం కోసమే ఆత్మహత్యాయత్నానికి పూనుకున్నాను. చంద్రబాబు, లోకేష్ నాకు ఇచ్చే గౌరవం ఇస్తున్నారు. 15 ఏళ్లకు నీ కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేత దొంగ ఓటు వేయించిన ఘనత నీది.. నీకు సహకరించిన అప్పటి ఆర్డీవోలు కిరణ్, కనకనరసా రెడ్డి, 5 మంది తహశీల్దార్ ల బాగోతం త్వరలో బయటకు వస్తుంది. వెబ్ కాస్టింగ్ కారణంగా దొంగ ఓట్లు వేయించలేక పోయామన్న బాధలో ఉన్నావు. 395 బూతులలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజాస్వామ్యాన్ని రక్షించారు.. అందరికీ కృతజ్ఞతలు. 5 ఏళ్లుగా ప్రెస్ మీట్ పెట్టలేదని అంటున్నావు.. నాపై గంజాయి, ఎర్రచందనం, కబ్జాలు, ఇసుక వ్యాపారం వంటి అవినీతి ఆరోపణలు ఉంటే ప్రెస్ మీట్ పెట్టు.. నాకు ఉండేది ఒకటే క్వారీ.. దాన్నికి కూడా రూ.50 కోట్లు పెనాల్టీ వేయించి మూత వేయించావు. ఫ్యాక్టరీ కి కూడా రూ. 3.5 కోట్లు పెనాల్టీ వెయించావు. ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేశావు. ఆస్తులు అమ్ముకుని రాజకీయం చేశాను. తుడాలో నీ అవినీతి బాగోతం బయట పెడుతా.. తొందర పడకండి. ప్రభుత్వ ధనం, అక్రమ సంపాదనతో గ్లోబల్ ప్రచారం చేయించుకున్నావు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత జగన్ దగ్గర చేరావు. నీకన్నా సీనియర్ లీడర్ ఎంఆర్సీ రెడ్డిని సస్పెండ్ చేయించారు.గెలిస్తే ప్రజలతో ఉండు ... ఓడిపోతే వ్యాపారాలు చూసుకో అని కుమారుడికి చెపుతున్నావు. ఆదాయం లేనిదే ఏం చేయావా చెవిరెడ్డి, నా తుది శ్వాస వరకు ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే ఉంటా.. ఒక్క కేసు లేని నాపై 28 కేసులు పెట్టించావు. నాపై దాడి చేశారని తెలియగానగే నా సతీమణి పరుగెత్తుకుంటూ వచ్చింది. గాయం తిరగబడడం తో మళ్ళీ అస్వస్థతకు గురైంది. మహానటి అని ట్రోల్ చేయిస్తున్నావు.. ఇది నీ చరిత్ర... చెవన్నా అంటూ రాజకీయ విమర్శించడం తప్ప ఏ నాడైనా నా సతీమణి వ్యక్తిగత విమర్శలు చేసిందా అని ప్రశ్నించారు.

విచ్చలవిడిగా బెల్టుషాపులు

గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

రెడ్డిగూడెం మే 27 (వార్తాప్రభ): రెడ్డిగూడెం మండలంలో బెల్టుషాపులు ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. మద్యం షాపుల నుంచి ప్రతి గ్రామంలో ఉన్న బెల్టు షాపులకు మద్యం అక్రమ మార్గంలో తరలి పోతుంది. మండలంలోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న బడ్డి కొట్లు, షాపుల్లో మద్యం ఎంత కావాలో అంత అందుబాటులో ఉంటుంది. సాయంత్రం ఐదు గంటల ఈ బెల్టుషాపులు వద్ద రద్దీగా ఉన్న సరే సంబంధింత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేంటని మద్యం షాపుల వారిని అడిగితే తమకు పైనుంచి ఒత్తిడి ఉందని, సరుకు అమ్మకంలో టార్గెట్ లు విదిస్తున్నారనే సమాధానం వస్తుంది. అక్రమంగా బెల్టుషాపులు నుంచి మందుబాబులు అధిక ధరలకైనా కొనుగోలు చేస్తున్నారు.

పట్టించుకోని యంత్రాంగం :విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న బెల్టుషాపులు పై ఆ శాఖ అధికారులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మండలంలో మద్యం ఏరులై పారుతుంది. ఆ శాఖ లో దిగువస్థాయి సిబ్బంది చేతివాటం జోరుగా సాగుతుందనీ, ఈ చేతి వాటంలో పై అధికారులకు కూడా వాటా ఇవ్వాలని చెప్పి ఆ దిగువస్థాయి సిబ్బంది పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శిలు బలంగా వినిపిస్తున్నాయి. కనుక బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మైనర్ బాలికపై అత్యాచారానికి ప్రయతించిన కేసులో ముద్దాయికి 05 సంవత్సరాలు కఠినకారాగారా శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఖమ్మం జిల్లా కు చెందిన ఓ మహిళ కి ముగ్గురు ఆడపిల్లలు మరియు ఒక బాబు సంతానం అందరూ ప్రతి పండగ సమయంలో తన కుటుంబంతో కలిసి విజయవాడ వన్ టౌన్ పరిదిలోని మల్లికార్జున పేటలో నివసిస్తున్న తల్లిదండ్రులకు వద్దకు వచ్చినట్లు, పండగ అనంతరం వాళ్ళ ఇంటికి వెళ్లిపోయినట్లు అప్పటి నుండి ఫిర్యాది రెండవ కుమార్తె (12) స్కూల్ కి సరిగా వెళ్ళకుండా, ఒంటరిగా ఉండటంతో గమనించి అడుగగా సదరు బాలిక దసరా సెలవులకు అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు తన మావయ్య (ఫిర్యాది తమ్ముడు) తనతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఎవరికైనా చెపితే చంపేస్తాను అని బెదిరించినట్లు తెలిపింది. వెంటనే ఆ విషయంపై ఫిర్యాది విజయవాడ వచ్చి తన తమ్ముడిని అడిగితే ఎటువంటి సమాధానం లేకపోవడంతో వెంటనే జనవరి 9- 2018 తేదిన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చెయ్యగా సదరు ఫిర్యాదుపై పోలీసులు క్రైం నెంబర్ 07/2018 యు/ఎస్ 376 ఆర్/డబ్ల్యూ 511, 506 ఐ పి సి అండ్ సెక్షన్ 8 ఆఫ్ పొక్సో యాక్ట్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. అప్పటి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ డి.కాశి విశ్వనాథ్ సదరు కేసు దర్యాప్తు చేసి నిందితుడిని ఆ మరుసటి రోజే అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. దర్యాప్తు అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది. విచారణ అనంతరం నిందితుడిపై నేరం ఋజువైనందున సోమవారం విజయవాడ పొక్సో కోర్టు ఇన్ చార్జ్ జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు నిందితుడుకి 5 సంవత్సరాలు కఠినకారాగారా జైలు శిక్ష మరియు రూ.15,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గుజ్జుల నాగి రెడ్డి , సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, అప్పటి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ డి.కాశి విశ్వనాథ్ మరియు సిబ్బంది పర్యవేక్షణలో ఏడుగురు సాక్షులను విచారించడం జరిగింది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కే బి ఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాస్

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూటీ శిక్షణ కార్యక్రమం ముగింపు సభను ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ మహిళా వికాసం కోసం కళాశాల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా సాధారణ మహిళలు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రెండు దశాబ్దాలుగా ప్రతి ఏటా వేసవిలో అనేక అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. స్కూటీలో శిక్షణ ఇవ్వటం ద్వారా వారిని మరింత ధైర్యవంతులుగా, అనేక అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ప్రొత్సాహిస్తున్నామన్నారు. మహిళా సాధికారత కోసం ఏడాది పోడువునా పలు కార్యక్రమాలను తమ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ నిర్వహిస్తుందని వివరించారు. స్కూటీ, కరాటే వంటి శిక్షణా కార్యక్రమాలు ఏడాది పోడవునా కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వాసవి విజయవాడ సంస్థ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్‌కు స్కూటీని బహుకరించింది. ఈ కార్యక్రమంలో వాసవి సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టా అమర్‌సుధీర్, మాజేటి రామచంద్రరావు, కన్వీనర్ జల్లూరి శ్రీనివాసరావు కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

కదిరి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఈరలక్కప్ప

మడకశిర మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీసత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గానికి చెందిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప సోమవారం కదిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేకంగా పూజలు చేయించారు. అనంతరం వైసిపి యువ నాయకులు లక్ష్మీ నరసింహ స్వామి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బెజవాడ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం అందజేత

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైఆలయము తరుపున ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు అక్బర్ రోడ్, సికింద్రాబాద్ కు చెందిన పి. సునంద దంపతులు రూ.1,00,001/-లను దేవస్థానం నందు జరుగు అన్నదానం నిమిత్తం విరాళముగా ఆలయ అధికారులను కలిసి దేవస్థానంనకు చెక్కును అందజేశారు. దాత కుటుంబంనకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై నేడు తుమ్మలపల్లి కళాశాక్షేత్రంలో శిక్షణ కార్యక్రమం...

- జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు.

విజయవాడ పశ్చిమ మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈనెల (నేడు) 28వ తేదీ మంగళవారం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై తుమ్మలపల్లి కళాశాక్షేత్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. డిల్లీరావు తెలిపారు. సాధారణ ఎన్నికలలో భాగంగా జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రకియలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు స్థానిక తుమ్మలపల్లి కళాశాక్షేత్రంలో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని మొగల్రాజపురంలోని పిబి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారని వేదిక మార్పును గమనించి అధికారులు తుమ్మలపల్లి కళాశాక్షేత్రంలో శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

కన్నుల పండుగల శ్రీవారి మడుగు రథోత్సవ వేడుకలు

రాయదుర్గం:మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) కోటలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మడుగుతేరు కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తేరు బజారు వద్ద ప్రత్యేక పూజలు యజ్ఞ యాగాదాలు నిర్వహించారు. ఆలయ ఈవో నరసింహారెడ్డి, చైర్మన్ పాలాక్షి రెడ్డి ఆధ్వర్యంలో మడుగుతేరు రథోత్సవం వేడుకలు ప్రారంభించారు. ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కాపు రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కాల్వ, మెట్టు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

నేత్రదానానికి విశేష స్పందన

తిరుపతి : మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి నందు చనిపోయిన తర్వాత నేత్రదానాలు చేయడానికి ప్రజలు ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు అవయవ దాన అవగాహన తీసుకురావడంలో ముఖ్య పాత్ర వహిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పేద రోగులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఈ అవయవాలను వారికి అమర్చడానికి ఇలాంటి అవయవ దానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సందర్భంగా తెలిపారు. రుయా కంటి విభాగము వైద్యులు ఆధ్వర్యంలో సి.నాగరాజమ్మ, కుమారి, మరియు వి.బాలాజీ, నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగినది. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు చనిపోయిన వ్యక్తి నేత్ర లు తీసుకోవడం జరిగినది. వెంటనే నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్ .రమేష్, నేత్రాలను సేకరించి భద్రపరచడం జరిగినది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో వస్తున్న అవయవ దానాల కథనాలను చూసి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం జరుగుతున్నది. తన తదనంతరం అవయవ దానాలకు, నేత్ర దానాలకు , ముందుకు రావడం స్వాగతించవలసిన విషయమని డాక్టర్ చలపతి రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు . రుయా సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ, పుర ప్రజలు ఎవరైనా నేత్ర దానం చేయాలంటే 8500880126 నెంబర్ కు సంప్రదించవచ్చును . ఈ కార్యక్రమంలో ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.

జవహర్‌రెడ్డిని సీఎస్‌గా కొనసాగించడం ఎందుకు?- జీవీ ఆంజనేయులు

అమరావతి మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి): ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని ఎన్నికల సంఘం ఎందుకు ప్రత్యేకంగా చూస్తోందని టీడీపీ నేత జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. వివాదాల్లో ఉన్న వ్యక్తిని సీఎస్‌గా ఎందుకు కొనసాగిస్తోందో అర్థం కావడం లేదన్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో మరణాలు చోటు చేసుకున్నప్పుడే ఆయన్ని తొలగించాల్సిందన్నారు. ఏం చేసినా చెల్లుబాటవుతుందనే పరిస్థితికి చేరిన సీఎస్‌ను ఎందుకు ఉపేక్షించాలి? నెలలో రిటైర్మెంట్ దృష్ట్యా ప్రభుత్వ ప్రాపకం కోసమే ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా ఎన్నో ఉల్లంఘనలకు పాల్పడ్డారు. సీఎం కోసం దేనికైనా సిద్ధమనే రీతిలో పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. సీఎస్‌పై భూకుంభకోణం ఆరోపణలపై ఈసీ తక్షణం చర్యలు తీసుకోవాలి. కౌంటింగ్ రోజు ఇలాంటి వ్యక్తి చేతుల్లో యంత్రాంగం ఉండటం చాలా ప్రమాదకరం. ఆరోపణల నుంచి రక్షణ పొందేందుకు ఆయన అధికార పార్టీకి కొమ్ముకాసే ముప్పు ఉందని ఆంజనేయులు అన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లు చేయాల్సింది ఇదే

విజయవాడ, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈ నెల 13న తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ సాగనుంది. ఇప్పటికే స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల భద్రతతో ఈవీఎంలు పర్యవేక్షిస్తున్నారు. కౌంటింగ్ రోజున తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టిన అనంతరం ఈవీఎంల్లో ఓట్లు లెక్కిస్తారు. ఈ క్రమంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత, టేబుళ్ల ఏర్పాటు, రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడించేందుకు చర్యలు చేపడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల సమీపంలోనే మీడియా సెంటర్లు ఏర్పాటు చేసి బిగ్ స్క్రీన్స్‌లో ఫలితాలు వెల్లడయ్యేలా ప్రణాళికలు రచిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద హైస్పీడ్ ఇంటర్నెట్ ఉపయోగించనున్నారు. కాగా, కౌంటింగ్ సమయంలో ఏజెంట్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కౌంటింగ్ ఏజెంట్లు కేంద్రాలకు ఉదయం 6 గంటల్లోపు వెళ్లాలి. ఫాం 18పై రిటర్నింగ్ అధికారితో సంతకం చేయించి తీసుకోవాలి. అనంతరం మీకు ఇచ్చే ఐడీ, ఆధార్, ఫాం 17అ, బుక్ లెట్, పెన్ తీసుకెళ్లాలి. కౌంటింగ్ కేంద్రాలకు మొబైల్స్ అనుమతించరు. ఒకసారి లోపలికి వెళ్లాక మళ్లీ ప్రక్రియ పూర్తయ్యే వరకూ బయటకు వచ్చేందుకు అనుమతించరు. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల ఫలితాలకు సంబంధించి వేర్వేరుగా కౌంటింగ్ హాల్స్ ఉంటాయి. మీకు కేటాయించిన టేబుల్ నెంబర్ వద్ద కూర్చోవాలి. ఒక్కో టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ ఆఫీసర్, అబ్జర్వర్ ఉంటారు. అలాగే, ఓ ఆర్వో, ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఏజెంట్ ఉంటారు. ఏ పోలింగ్ బూత్‌ల నుంచి కంట్రోల్ యూనిట్స్ ఏ టేబుల్‌కు వెళ్లాలనేది ముందుగానే నిర్ణయిస్తారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ తర్వాత, ఈవీఎంల కౌంటింగ్ ఉంటుంది. ఏజెంట్లు కంట్రోల్ యూనిట్ల యంత్రాల సీల్స్ సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి. లేకుంటే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలి. అనంతరం 17అ ఫాం వివరాలు అధికారులు చెప్పిన వాటితో సరి చూసుకోవాలి. ఫలితాలు వెల్లడవుతున్నప్పుడు పోలింగ్ తేదీ, పోలైన ఓట్లను సరి చూసుకోవాలి. మీ దగ్గర ఉన్న 17అ ఫాంలోని వివరాలు అక్కడ వాటితో తేడాగా ఉంటే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలి. ఫలితాలు వెల్లడి సమయంలో మీ అభ్యర్థి వివరాలతో సహా అన్నీ నోట్ చేసుకోవాలి. మీతో పాటు అన్ని ఫలితాలను కూడా కౌంటింగ్ సూపర్వైజర్ కూడా నోట్ చేస్తారు. ఫలితాలు మీరు మళ్లీ చూడాలని అనుకుంటే రిటర్నింగ్ అధికారిని అడిగితే మెషీన్ లో బటన్ నొక్కి చూపిస్తారు. అంతా సవ్యంగా పూర్తైతే కౌంటింగ్ సూపర్వైజర్ ఇచ్చిన 17అ ఫాం పార్ట్ 2పై సంతకం చేయాలి. అందరికీ సమ్మతమైతే ఆ ఫాంను ఆర్వోకు అందించి ఫలితాలు వెల్లడిస్తారు.'ఫాం 17అ' ఇంకో అధికారికి అందిస్తారు. ఆ వివరాలు 'ఫాం 20'లో భద్రపరుస్తారు. నియోజకవర్గంలో అన్ని కంట్రోల్ యూనిట్స్ పూర్తైన తర్వాత వీపీ ప్యాట్ మెషీన్స్‌లో పేపర్ స్లిప్స్ కౌంట్ చేస్తారు. ఈ నెంబరు దానికి సంబంధించి కంట్రోల్ యూనిట్‌లో నెంబర్ సరిపోలుస్తారు. ఈ సమస్యలుంటే..కంట్రోల్ యూనిట్స్ తెచ్చినప్పుడు సీల్స్ సరిగ్గా లేకున్నా.. రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలి. గ్రీన్ సీల్ బ్రేక్ అయి ఉంటే ఆర్వోకి చెప్పాలి.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మహోన్నతంగా ఎదగాలి

● శ్రీకృష్ణ యాదవ సేవా సమితి అధ్యక్షులు డా. ఆలా వెంకటేశ్వర్లు పిలుపు.

గుంటూరు మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో, పట్టులతో మహోన్నతంగా ఎదగాలని శ్రీకృష్ణ యాదవ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు నిచ్చారు. పదో తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులకు శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ప్రతిభ పురస్కారాలు, స్కాలర్ షిప్ లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య పట్ల అవగాహన ఉన్న సమాజమే సమాజంలో అన్ని రంగాల్లో ఎదుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ లో తమ అభిరుచి మీరకు సరైన సబ్జెక్టు,కోర్సు ఎంచుకున్న విద్యార్థే భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగాలలో గొప్పగా ఎదగ గలడన్నారు. అదే ఆలోచనతో పదో తరగతిలో మంచి మార్కులు సాధించి, ఆ తర్వాత సరైన అవగాహన లేక యాదవ విద్యార్థులు ఇబ్బంది పడటాన్ని దృష్టిలో పెట్టుకుని, తాము పడ్డ ఇబ్బందులు తమ యాదవ విద్యార్థులు పడకూడదనే ఆలోచనతో శ్రీకృష్ణ యాదవ సేవా సమితి 2004 లో ఏర్పాటు చేశామన్నారు. 20 సం.క్రితం 50 మంది పదవ తరగతి పాసైన విద్యార్థులతో ప్రారంభించిన కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం నేడు వేలాది మంది విద్యార్థులు హాజరు అయ్యే పరిస్థితికి రావడం, యాదవ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి, తమకు అండగా నిలవడం తమకు ప్రోత్సాహకంగా ఉందన్నారు. యాదవ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆలోచనతో,యాదవ జాతి భవిష్యత్తు కోసం డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు యాదవ్ మరియు వారి మిత్ర బృందం గత 20 సంవత్సరాలుగా శ్రీకృష్ణ సేవా సమితి తరపున యజ్ఞం నిర్వహిస్తున్నారని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పేర్కొన్నారు. వారి శ్రమ కార్యరూపం దాల్చాలంటే ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న ప్రతి యాదవ విద్యార్థిని, విద్యార్థులు "తమ గోల్ ను డిసైడ్" చేసుకొని బయటికి వెళ్లాలని ప్రత్యూష సుబ్బారావు యాదవ్ పేర్కొన్నారు. దమ్ము, నిజాయితీ వారసత్వం గల యాదవ యువత ఈ దేశంలో దమ్మున్న చరిత్రకు వారసులు అన్నారు. పులులు, సింహాలు వాటి చరిత్ర వారు రాసుకోకపోవడం వల్ల వేటగాడు రాసే పిట్ట కథలు కూడా చరిత్ర అనే విధానం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ విద్యార్థులు చరిత్ర తెలుసుకుని దమ్మున్న యాదవ జాతి చరిత్రను సొంతం చేసుకోవాలన్నారు. అందుకని అన్ని రంగాలలో నిర్దిష్టమైన లక్ష్యంతో యాదవ విద్యార్థులు ఎదగాలని అన్నారు. మన వద్ద గోల్ ఉంటే దేశంలో అతి పెద్ద విద్య లేనా ఐ.ఏ.ఎస్.,ఐపిఎస్ తదితర హోదాలు ప్రతి సంవత్సరం గవర్నమెంట్ స్కూల్స్ , కాలేజీల లో చదివిన విద్యార్థులే అత్యధిక శాతం సెలెక్ట్ అవుతున్నట్లుగా సుబ్బారావు పేర్కొన్నారు. మెరిట్ యాదవ విద్యార్థి దగ్గర "సాధించాలనే తపన" ఉంటే అండగా ఉండే యాదవ పెద్దలు జాతిలో ఉన్నారన్నారు. యాదవ్ విద్యార్థి సహనంతో కసిగా ఉన్నత లక్ష్యాలతోఎదగాలన్నారు.

తల్లిదండ్రుల ఆలోచన మారకుండా పిల్లల ఎదుగుదల కష్టమని ముందుగా తల్లిదండ్రులు మారాలి అని ప్రత్యూష సుబ్బారావు యాదవ్ అన్నారు. ప్రముఖ రైల్వే ఓబిసి సంఘ నాయకులు బి.వి.ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ పై యాదవ విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. బీసీ అన్న పదం లాగానే మనము మధ్యస్థంగానే ఉంటున్నమన్నారు. గెలుపు సరే...బతకడం ఎట్లా..? అనే మీ మాంసలో కొట్టుమీట్టాడుతున్నామని, శ్రీకృష్ణ భగవానుని ఆదర్శంగా తీసుకుని అన్ని వర్గాల మమేకమై ఉన్నతంగా ఎదుగుదామన్నారు. క్రమశిక్షణ, పట్టుదల లేకుండా అభివృద్ధి కష్టమని ఆ దిశగా యాదవ విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ శివ సత్య శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఏ కోర్సులో చేరిన అందులో కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యమన్నారు. యాదవ విద్యార్థులు పర్సనల్ డెవలప్మెంట్ పెంచుకునే విధంగా కృషి చేయాలన్నారు. అపజయం ను చాలెంజ్ గా తీసుకుంటే విజయం తద్యమన్నారు. నిర్దిష్టమైన లక్ష్యం లేకపోతే యాదవ యువత, విద్యార్థి నష్టపోతారన్నారు. విద్యార్థి ఉన్నతంగా ఎదగటానికి తొలి మెట్టు ఇంటర్మీడియట్ విద్య ఆని, అక్కడే సరైన గోల్ నిర్ణయించుకుని ఆ కోర్సులలో జాయిన్ అవ్వలన్నారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ చావలి సతీష్ యాదవ్ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో చదివి సాధించుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే పక్కా ప్రణాళిక ఉండాలన్నారు. విద్యార్థులు రెండు లక్ష్యాలను కలిగి ఉండాలన్నారు వాటిలో ఒకటి విద్య అని, రెండోది సమాజానికి సేవ చేసే గుణం ఉండాలన్నారు. డబ్బే ముఖ్యం కాకుండా ఎదిగిన కొంత వృత్తి పరమైన సంతృప్తి కూడా ఉండవలసిన అవసరం ఉందన్నారు. విద్యావేత్త, సేవా తత్పరులు బాధినీడు హరిబాబు మాట్లాడుతూ డాక్టర్ ఆలా అనేక కష్టాలు దాటి నేడు ఉన్నత శిఖరాలు చేరుకోవడంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు యాదవ యువత ఎదుర్కోకూడదని పడుతున్న తపన గొప్పదన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉండే ఇంజనీరింగ్ కోర్సుల గురించి హరిబాబు వివరించారు. పిల్లల స్థాయి ఉత్సాహం బట్టి విద్యార్థులు గ్రూపులు ఎన్నుకోవాలని కోరారు. పక్క బాగుంది బట్టి కాక పిల్లలు ఎంచుకున్న ఫీల్డ్ లో వాళ్ళు ఎదిగే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఆడిన సాయి కృష్ణ మాట్లాడుతూ కోటి రూపాయల వ్యాపార లావాదేవీలు కలిగిన ప్రతి వ్యాపారవేత్త కి చార్టెడ్ అకౌంటెంట్ ల అవసరం ఉంటుందని, దేశంలో లక్షలాది చార్టెడ్ అకౌంటెంట్ ల అవసరం నేడు ఉందని పేర్కొన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ కోర్స్ పై అవగాహన కల్పిస్తూ పలువురి అనుమానాలు నివృత్తి చేశారు. హైకోర్టు అడ్వకేట్ ఎర్రగొర్ల ఠాకూర్ మాట్లాడుతూ చెట్టు కింద ప్లీడర్ ఒకప్పటి మాట అని, నేడు గంటకి కోటి రూపాయలు పైగా తీసుకుంటున్న అడ్వకేట్లు దేశవ్యాప్తంగా వేలాది మంది ఉన్నారన్నారు. నేడు ప్రతి విషయంలో న్యాయ సలహా అవసరమన్నారు. న్యాయవాద విద్యపై యాదవ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పి హరిబాబు యాదవ్ తో పాటు పలు ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు సరైన కెరియర్ గైడెన్స్ లేక అద్భుతమైన అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదనతో వారికి మార్గదర్శకం వహించేందుకు డా.అలా నేతృత్వంలో శ్రీకృష్ణ సేవా సమితి నాయకులు నిర్వహిస్తున్న ఈ కెరియర్ గైడెన్స్, యాదవ్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం కార్యక్రమము పట్ల యాదవ విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కమిటీ నాయకులు దాసరి శివకుమార్,రాచమంటి శివాజీ,డా. తాడిబోయిన శ్రీనివాసరావు,డా. నల్లమేకల శివ రామ కృష్ణ, ఆరాధ్యుల సాంబశివరావు, దేవరాల కళ్యాణ చక్రవర్తి, బాదినేని హరిబాబు, సారెద్దు సాంబశివరావు, తోట కోటేశ్వరరావు, రాచమంటి వెంకటేశ్వరరావు,పెరుగు ఏడుకొండలు, పాలేరు పోతురాజు, మర్రి గోవిందరాజులు బొంతా అర్జునరావు,వి.వి. శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లును పర్యవేక్షించారు.

ఈ సీఎస్ వద్దు..కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ కు లేఖ రాసిన కనకమేడల

● జవహర్ రెడ్డి ప్రభుత్వ అసైన్డ్ భూములు కొనుగోలు చేశారని ఆరోపణ ● కొడుకు, బినామీల పేరిట 800 ఎకరాలు కొన్నారని వెల్లడి ● రిజిస్ట్రేషన్ కోసం అధికారులను ప్రభావితం చేస్తున్నారని ఆరోపణ ● కౌంటింగ్ సజావుగా సాగడంపై అనుమానం ఉందంటూ సీఈసీకి లేఖ

అమరావతి మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి): టీడీపీ నేత కనకమేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ కు లేఖ రాశారు. ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి ప్రభుత్వ అసైన్డ్ భూములను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారని వెల్లడించారు. తన కుమారుడు, బినామీల పేరిట సీఎస్ భూములు కొన్నారని వివరించారు. ఆ విధంగా సీఎస్ 800 ఎకరాలు కొనుగోలు చేశారని కనకమేడల తెలిపారు. ఇప్పుడు భూముల రిజిస్ట్రేషన్ కోసం అధికారులను ప్రభావితం చేస్తున్నారని తన లేఖలో పేర్కొన్నారు. సీఎస్ అధికార యంత్రాంగాన్ని, తన అధికారాలను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆయన ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని తెలిపారు. ఈ నేపథ్యంలో, కౌంటింగ్ సజావుగా సాగడంపై ప్రతిపక్షాలకు అనుమానం ఉందని కనకమేడల వెల్లడించారు. సీఎస్ వ్యవహార శైలి ఓట్ల లెక్కింపుపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎస్ ని తొలగించి సీబీఐ విచారణకు ఆదేశించాలని సీఈసీని కోరారు.

వైసీపీ విశ్వాసం వెనుక...

విశాఖపట్టణం, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు హైవోల్టేజ్ టెన్షన్ క్రియేట్ చేస్తున్నాయి. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు మాత్రమే జరిగాయి. ఎవరికెన్ని సీట్లు వస్తాయన్న దానిపై పెద్దగా చర్చ కూడా లేదు. కానీ ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అక్కడ ఏ ప్రభుత్వం వస్తుందన్న దానిపై కనీ వినీ ఎరుగని రీతిలో బెట్టింగులు జరుగుతున్నాయి. ఫలితం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమయింది. ఇప్పుడు రాజకీయ పార్టీలు చేయగలిగిందేమీ లేదు. ఆట చివరి వరకూ తమదే విజయం అన్నట్లుగా పోరాడారు. ఫలితం మాత్రం తేలాల్సి ఉంది. కానీ మేమంటే మేము గెలుస్తామని రెండు పార్టీలు ప్రకటిస్తున్నాయి. రెండు పార్టీల్లో అధికార పార్టీ ఇంకా ఎక్కువగా తమ గెలుపు నమ్మకాన్ని ప్రదర్శించాలనుకుంటోంది. ఖచ్చితంగా గెలుస్తామని విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తామని చెబుతున్నారు. ఏపీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తాను రెండో సారి గెలి?సతే విశాఖ నుంచే పాలన చేస్తానని అక్కడే ప్రమాణస్వీకారం చేస్తానని ముందుగానే ప్రకటించారు. అందుకే రెండో సారి గెలిస్తే ఎక్కడ ప్రమాణం అనే ప్రశ్న వైసీపీలో లేదు. కానీ విశాఖలో వెన్యూ ఎక్కడ.. ఎప్పుడు అనేది కూడా ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ సీఎంగా రెండో జగన్మోహన్ రెడ్డి తొమ్మిదో తేదీన ప్రమాణస్వీకారం చేస్తారని దాదాపుగా ప్రతీ రోజూ చెబుతున్నారు. ముహూర్తాన్ని కూడా వైవీ సుబ్బారెడ్డి ఖరారు చేశారు. వచ్చే నెల 9న ఉదయం 9.30కి ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు ప్రకటించేశారు. మామూలుగా అయితే జగన్ ప్రమాణ స్వీకార ముహూర్తాన్ని స్వరూపానంద ఖరారు చేస్తారు. ఆయనను సంప్రదించి వైవీ సుబ్బారెడ్డి ముహూర్తాన్ని ఖరారు చేశారో.. టీటీడీ చైర్మన్ గా ఉన్న అనుభవంతో ఆయనే పెట్టేశారో స్పష్టత లేదు. తాజాగా హోటల్ రూముల్ని బుక్ చేస్తున్నామని చెబుతున్నారు. విశాఖలో ఉన్న స్టార్ హోటల్స్ అన్నింటినీ తొమ్మిదో తేదీ కోసం బుక్ చేస్తున్నామని జగన్ ప్రమాణస్వీకారానికి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలే కాదు.. ఇతర రాష్ట్రాల నుంచి ప్రముఖులు వస్తారని అంటున్నారు. బోగాపురం ఎయిర్ పోర్టు దగ్గర ఉన్న ఖాళీ ప్రదేశంలో అత్యంత భారీగా బహిరంగసభలో ప్రమాణస్వీకారం చేయాలా.. లేకపోతే విశాఖలో ఏయూ గ్రౌండ్ లో చేయాలా అన్నదానిపై పరిశీలన చేస్తున్నామని చెబుతున్నారు. ఇక్కడ విశేషం ఏమిటంటే కేవలం వైసీపీ నేతలే ఏర్పాట్లలో మునిగి ఉండటం లేదు.. అధికారులు కూడా ఏర్పాట్లలో పాల్గొంటున్నారని అంటున్నారు. సీఎస్ జవహర్ రెడ్డి రెండు సార్లు సీక్రెట్ గా విశాఖకు వచ్చారు. ఓ సారి బోగాపురం వెళ్లి పరిశీలించారు. మరికొంత మంది ఉన్నతాధికారులు కూడా వచ్చి వెళ్లారని చెబు?న్నారు. వీరంతా వచ్చింది జగన్ రెండో సారి ప్రమాణస్వీకార ఏర్పాట్లపై పరిశీలన చేయడానికేనని అంటున్నారు. సాధారణంగా ఫలితాలు ఈవీఎంలతో నిక్షిప్తమయ్యాక రాజకీయ పార్టీల రిలాక్స్ అయిపోతాయి. సమయం ఉంటే పోలింగ్ సరళిని విశ్లేషించుకుంటారు.

సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

● సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్!!!

మచిలీపట్నం మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నం సోమవారం స్థానిక పదవి డివిజన్ జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. నగరంలో 144 సెక్షన్ ,30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని, శాంతి భద్రతలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ఈ సందర్భంగా చిలకలపూడి సిఐ మాట్లాడుతూ కౌంటింగ్ ముందు కౌంటింగ్ అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు జరపరాదని, బైక్ సైలెన్సర్లు తీసివేసి పెద్ద పెద్ద శబ్దాలతో వాహనాల నడప రాదని , శాంతిభద్ర పై ప్రజలకు పలు సూచనలు చేశారు. పోలీసు సూచనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతియుత వాతావరణ జీవనం సాగించే ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.

కర్నూలు జిల్లాల్లో వజ్రాలు...

కర్నూలు, మే 27 :(వార్తా ప్రభ ప్రతినిధి): కర్నూలు జిల్లాలో వరుసగా వజ్రాలు లభ్యమవుతున్నాయి. జిల్లాలోని తుగ్గలి మండలం జొన్నగిరిలో ఒకే రోజు రెండు వజ్రాలు లభ్యమయ్యాయి. వీటిని వేలం వేయగా ఓ వజ్రానికి రూ.6 లక్షలు, 6 తులాల బంగారం ఇచ్చి కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. మరో వజ్రాన్ని ఇంకా వేలం వేయలేదు. దీని విలువ రూ.12 లక్షలు పలుకుతుందని అంచనా వేస్తున్నారు. ఈ వారం రోజుల్లోనే దాదాపు 10 వజ్రాలను ఎవరికీ తెలియకుండా కొనుగోలు చేసినట్లు సమాచారం. కాగా, వర్షాకాలంలో స్థానికులు వజ్రాల కోసం పెద్ద ఎత్తున పొలాల్లో వేట సాగిస్తుంటారు. జిల్లాలోని జొన్నగిరి, తుగ్గలి, మద్దికెరా, పగిడిరాయ్, పెరావళి, మహానంది, మహాదేవపురం ప్రాంతాల్లోని పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతుంటారు. వర్షాకాలం ప్రారంభమైన జూన్ నుంచి నవంబర్ వరకూ ఈ వేట కొనసాగుతుంది. అటు, శనివారం మదనంతపురంలో ఓ రైతు పొలంలో విలువైన వజ్రం బయటపడింది.

పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరిన హజ్ యాత్రికులు

● పచ్చ జెండా ఊపి యాత్రను ప్రారంభించిన హర్షవర్ధన్

గన్నవరం,మే 27 (వార్తాప్రభ) : 2024 పవిత్ర హజ్ యాత్రను రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి, చైర్మన్ హజ్ ఆపరేషన్స్ హర్షవర్ధన్ సోమవారం తెల్లవారుజామున గన్నవరం ఈద్గా జామా మసీదు హజ్ క్యాంపు నుండి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. వక్ఫ్ బోర్డు సీఈవో, హజ్ కమిటీ ఈవో అబ్దుల్ ఖదీర్ మరియు హజ్ కమిటీ సభ్యులు సి ఆర్ డి ఏ అదనపు కమిషనర్ అలీం భాష, దూదేకుల కార్పొరేషన్ ఎండి గౌస్ పీర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మస్తాన్ వాలీ తదితరులు హజ్ యాత్రికులకు అభినందనలు తెలిపారు.

వ్యాయామ విద్యను బలోపేతం చేయాలి

● సమగ్రశిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

ఏలూరు,మే 27 (వార్తాప్రభ) : పాఠశాలల్లో వ్యాయామ విద్య బలోపేతం చేయడానికి జిల్లా స్థాయి కీ రిసోర్స్ పర్సన్లకు 4 రోజుల పాటు వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఏలూరు జిల్లా ఆగిరపల్లి మండలం తోటపల్లి హిల్ పారడైజ్ లో జరిగిన ఈ కార్యశాలలో సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు వర్చువల్ గా పాల్గొని చదువుతో పాటు ఆటలు ముఖ్యమని, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఆటలు అవసరమని అన్నారు. ప్రతి పీఈటీ ఫిట్‌నెస్ గా ఉండాలని కోరారు. వ్యాయామ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఆటలో ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులు రెడ్డి , పాఠశాల విద్య జాయింట్ డైరెక్టర్ డా. మేరీ చంద్రిక, ఎస్జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తి రాజు, హీల్ వ్యవస్థాపకులు అజయ్ కుమార్, స్టేట్ రీసోర్సు పర్సన్లు, జిల్లా స్థాయి రీసోర్సు పర్సన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ట్రైనింగ్ మాడ్యుల్ ఆవిష్కరించారు.

అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయండి - వ్యవసాయ అధికారి సత్యవతి

● రైతులకు పచ్చిరొట్ట పైరులపై అవగాహన సదస్సు

మైలవరం,మే 27 (వార్తాప్రభ) : అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని విజయవాడ రైతుశిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి సత్యవతి అన్నారు. మైలవరం పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో స్థానిక వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం పచ్చిరొట్ట పైరులు,ఖరీఫ్ సీజనులో వేసే ప్రత్తి, వరి, అపరాల రకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు విచ్చేసిన సత్యవతి మాట్లాడుతూ రైతులు ప్రత్తి మరియు వరి, అపరాలు తదితర విత్తనాలు అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకొని ఆ బిల్లు లు పంటకాలం మొత్తం జాగ్రత్తచేసుకోవాలని సూచించారు. అలాగే ట్యాగులు, విత్తన సంచులు, ప్యాకెట్లు పంటకాలం మొత్తం భద్రపరచు కోవాలన్నారు. వ్యవసాయ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు జనుము(10 కిలోల పాకెట్లు) పిల్లిపెసర (8 కిలోల పాకెట్లు) మండలం లోని అన్ని రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగ విత్తనాల కోసం రైతుల పేర్లు నమోదు చేసుకొనటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో వి ఎ ఎ లు టి.శ్రావ్య ,జె.హానస్ లు పాల్గొన్నారు.

మంచినీటి కష్టాలకు మోక్షం

● ఐదు రోజుల సమస్యకు పరిష్కారం ● నేటి నుంచి యధావిధిగా మంచినీరు ● రోజూ ట్యాంకర్ల ద్వారా వంద ట్రిప్పులు సరఫరా

కాకినాడ,మే 27 (వార్తాప్రభ) : ఐదు రోజులుగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య కొలిక్కి వచ్చింది. జాతీయ రహదారుల విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారుల విస్తరణలో భాగంగా కొత్త పైపులైన్లు ఏర్పాటు చేసేందుకు కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని సుమారు 15 డివిజన్ల ప్రజలకు ఐదు రోజులుగా నీటి సరఫరా నిలుపుదల చేశారు. సామర్లకోట నుంచి శశికాంత్‌నగర్‌కు వెళ్ళే ముడినీటిని నిలుపుదల చేయడంతో సుమారు 15 డివిజన్లకు చెందిన ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది. ఐదు చోట్ల ఇంటర్ కనెక్షన్లు ఏర్పాటు చేసే క్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు పర్యవేక్షణలో ఎస్ఈ పి.సత్యకుమారి, ఇతర ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగానికి చెందిన సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేశారు. మధ్యలో ఒక రోజు కురిసిన భారీ వర్షం కారణంగా పనులకు అంతరాయం కలిగినప్పటికీ వీటన్నింటిని అధిగమించి సోమవారం సాయంత్రానికల్లా పనులన్నీ పూర్తి చేసి ట్రైల్‌రన్ వేశారు. శశికాంత్‌నగర్ పైప్ లైన్ కు యధావిధిగా ముడినీటి సరఫరా, నీటి నాణ్యతలను పరీక్షించారు. అన్ని సక్రమంగా ఉండడంతో మంగళవారం ఉదయం నుంచి ప్రజలందరికీ ఎప్పటిలాగే కుళాయిలు ద్వారా సమృద్ధిగా నీరు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 23 నుంచి ఎదురైన ఈ సమస్య మంగళవారం ఉదయంతో పరిష్కారానికి నోచుకుంది.

రోజూ 100 ట్యాంకర్లకు కు పైగా సరఫరా.. ఐదు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం కలిగిన నేపద్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు, ఎస్ఈ సత్యకుమారి ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో రోజూ 100 నుంచి 110 ట్రిప్పుల వరకు ట్యాంకర్లు ద్వారా మంచినీటిని అందించారు. ఎక్కడైనా నీటి సమస్య ఉందన్న ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించి అప్పటికప్పుడు వేగంగా మంచినీటిని పంపి ప్రజలు ఇబ్బందులు పడకుండా నిరంతరం పర్యవేక్షించారు. ఉదయం 5.30 నుంచి రాత్రి 11.30 గంటల వరకు ఇలా అన్ని ప్రాంతాలకు మంచినీటిని అందించామని కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. అయినప్పటికీ ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని ఉంటే అన్యదాభావించవద్దని కోరారు. శక్తివంచన లేకుండా ప్రజలకు నీరందించామని, అతిముఖ్యమైన జాతీయరహదారుల విస్తరణ నేపద్యంలో ఈ అంతరాయం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నుంచి యధావిధిగా నీరు వస్తుందని, అయితే ముందు జాగ్రత్తగా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ట్యాంకర్లను సిద్ధంగా ఉంచామన్నారు.

రైతులను నట్టేట ముంచిన అధికారులు...

● న్యూట్రిషన్ పౌడర్లు అమ్ముకేనే వ్యక్తివ్యవసాయ శాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్. ● మూడు కోట్ల 72 లక్షలు స్వాహా చేసిన కంప్యూటర్ ఆపరేటర్ ?? ● అన్ని తెలిసి తెలియనట్టుగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి...

పెడన,మే 27 (వార్తాప్రభ) : వ్యవసాయ శాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న వ్యక్తికి జాబ్ ఎవరిచ్చారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఫేక్ అకౌంట్లు సృష్టించి సుమారు రూ.3 కోట్ల రూపాయలు గోల్మాల్ చేసిన వైనం వెలుగులోకి వచ్చింది... కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం పెడన మండలం మార్కెట్ యాడ్ లో ఉన్న వ్యవసాయ శాఖ... కార్యాలయంలో పనిచేస్తున్న ఓ కంప్యూటర్ ఆపరేటర్ తన బంధువులు స్నేహితులు తదితర వారితో వారి నుండి ఆధార్ కార్డులు... బ్యాంక్ అకౌంట్లు జిరాక్సు తీసుకొని గత వర్షాలకు పంట నష్టపోయిన రైతుల ఖాతాలో ప్రభుత్వం నుండి నష్టపరిహారం వేశారు... వారికి పడవలసిన నష్టపరిహారం ఫేక్ అకౌంట్ లో పడేవిధంగా ఏర్పాటు చేసుకున్నారు... దీనికి గల కారణం ఆ శాఖ చెందిన అగ్రికల్చర్ అధికారి అయిన ఏఓకి ప్రమేయం ఉందనే ఆరోపణలు వస్తున్నాయి... కొంతమంది రైతులు ఏవో వద్ద ఆందోళనకు చేశారు చిన్న సన్న కారు రైతులకు వారి నష్టపరిహారం ఎకరంకు రూ.6000 పడగా... కొంతమందికి ఎనిమిది వేల రూపాయలు కూడా పడినాయి అంటున్నారు. మరి కొంతమంది రైతులకు 32 వేల నుండి లక్ష రూపాయలు వరకు కూడా వారి ఖాతాలో పడినట్లు సమాచారం... అసలు పొలం లేని వారికి ఖాతాలో ఎలా వచ్చాయి. ఏమి జరిగింది ఎలా జరిగింది అని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెడన మండలంలో 31 రైతు గ్రామాలు... వీరందరికీ కూడా ప్రభుత్వం అందించిన ఆధార్ బ్యాంకు ఎకౌంట్లో నెంబర్లను వ్యవసాయ శాఖ ఆర్బికే సిబ్బంది సేకరించి అప్లైన్ చేశారు... మొత్తం రైతుల సంఖ్య 6,732 మంది. వారికి పడవలసిన నగదు 6. కోట్ల 80 లక్షల 60 వేల రూపాయలు... వ్యవసాయ శాఖ కార్యాలయానికి సంబంధం లేని వ్యక్తి కంప్యూటర్ ఆపరేటర్ గా ఎలా వచ్చాడు దీనికి గల కారణం ఏవో ఆధ్వర్యంలోనే జరిగిందని పలువురు... అంటున్నారు. బల్లిపరు ఆర్ బి కే ఆధ్వర్యంలో ఉన్న సింగరాయపాలెం గ్రామానికి చెందిన యార్లగడ్డ నాగమల్లేశ్వరరావు కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తూ ఈ స్కామ్ కి పాల్పడినట్టు సమాచారం... అతని వద్ద నుండి ఈ స్కాం కు సంబంధించిన నగదును స్వాధీనం చేసుకుంటామని ఏవో శ్రీనివాస్ అంటున్నారు... ఈ స్కామ్ కి సంబంధించి వైఎస్ఆర్ సీపీకి చెందిన పలువురు రాజకీయ నాయకులు ఉన్నారనే సమాచారం కూడా తెలుస్తుంది... ప్రతిరోజు వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చి ఏవో శ్రీనివాసరావు తో వైఎస్ఆర్ సీపీకి చెందిన పలువురు నాయకులు మంతనాలు చేస్తున్నారు... ఈ స్కాం వెనకాల ఇంకెంత మంది ఉన్నారనేది కూడా సమాచారం తెలియాల్సి ఉంది. 3 కోట్ల 72 లక్షలు ఫేక్ ఎకౌంట్లో పడిందని రైతులు కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు... దీనిపైన పూర్తి దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు ఐదుగురు ఏఆర్వోలు

● శిక్షణను ఇచ్చిన ఆర్వో వెంకటరావు

కాకినాడ,మే 27 (వార్తాప్రభ) : ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించే ప్రక్రియ పర్యవేక్షించేందుకు ఐదుగురు ఏఆర్వోలను నియమించారు. ఏఆర్వోలుగా నియామకమైన ధర్మతేజ, కృష్ణార్జునరావు,రవికుమార్, లక్ష్మి ప్రసన్న, కీర్తిలకు సోమవారం సాయంత్రం సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు శిక్షణ ఏర్పాటు చేశారు. ఏఆర్వోలతోపాటు కౌంటింగ్ సూపర్‌వైజర్లు కూడా ఈ శిక్షణలో పాల్గొన్నారు. నాల్గవ తేదీ ఉదయం 6 గంటలకల్లా నియామకమైన సిబ్బంది విధులకు హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఆ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్వో చల్లన్నదొర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మైలురాయిని అధిగమించిన శ్రీసిటీ- ఎన్ జి సి పరిశ్రమ

● 1000వ గేర్‌బాక్స్ యూనిట్ ఎగుమతి

తిరుపతి,మే 27 (వార్తాప్రభ) : శ్రీసిటీలోని చైనా దేశానికి చెందిన ఎన్ జి సి గ్రూప్ అనుబంధ సంస్థ ఎన్ జి సి ట్రాన్స్‌మిషన్ చెన్నై ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, తాము ఉత్పత్తి చేసిన 1000వ గేర్‌బాక్స్ యూనిట్‌ను ఎగుమతి చేయడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది. దీనిని పురస్కరించుకుని సోమవారం పరిశ్రమ ఆవరణలో లాంఛనంగా చేపట్టిన కార్యక్రమంలో శ్రీసిటీ సెజ్ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ కమిషనర్ డి.సత్యనారాయణరావు జెండా ఊపి ఉత్పత్తులను ఎగుమతికి తరలించారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ రత్నకుమార్ మాట్లాడుతూ, 1000వ గేర్‌బాక్స్ ను అమెరికాలోని తమ యుఎస్ కస్టమర్ జిఇ రెన్యూవబుల్ ఎనర్జీకి ఎగుమతి చేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నార్ డెక్స్, సి మెన్స్, అద్దాని, గోల్డ్ విన్స్ ,వింటే సహా అనేక ఇతర పవనశక్తి రంగానికి చెందిన తమ గ్లోబల్ కస్టమర్‌ల డిమాండ్ ను సమర్థవంతంగా తీర్చడానికి శ్రీసిటీ ప్లాంట్ ను ప్రస్తుతం విస్తరిస్తున్నామని చెప్పారు. తన ప్రకటనలో ఎన్ జి సి బృందాన్ని అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ప్రిసిషన్ ఇంజినీరింగ్ రంగంలో పేరుగాంచిన ఎన్ జి సి గ్రూప్ వేగవంతమైన వృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చైనా వెలుపుల ఎన్ జి సి గ్రూప్ కు చెందిన మొట్టమొదటి ప్లాంట్ శ్రీసిటీలో ఏర్పాటు కాగా, ఈ ప్లాంట్ విస్తరణతో వారి మార్కెట్ వాటా మరింత పెరుగగలదన్న విశ్వసిస్తున్నానన్నారు. శ్రీసిటీ సెజ్ ప్రాంతంలో ఏర్పాటైన ఎన్ జి సి పరిశ్రమలో విండ్ టర్బైన్, మెట్రో రైలు రంగాలకు అవసరమైన గేర్‌బాక్స్ లను తయారు చేస్తారు. ఈ ప్లాంట్ లో సుమారు 200 మందికి పైగా ఉపాధి దొరుకుతోంది. పవనశక్తి గేర్‌బాక్స్ అభివృద్ధి మరియు ఉత్పత్తిలో గ్లోబల్ లీడర్ గా ఎన్ జి సి పేరు గాంచింది. పవన శక్తితో పాటు రైలు, సిమెంట్, చమురు & గ్యాస్, మైనింగ్ తదితర పారిశ్రామిక రంగాలకు విభిన్న ఉత్పత్తులను ఈ సంస్థ సరఫరా చేస్తోంది. ఉత్పత్తులతో పాటు సమగ్ర సేవలను కూడా అందిస్తోంది. చైనాలో ఆరు ఉత్పత్తి కేంద్రాలు గల ఎన్ జి సి గ్రూప్, చైనా వెలుపుల తొలుత భారత్ లోను, తరువాత అమెరికా, జర్మనీ, సింగపూర్ లలో తమ కేంద్రాలను స్థాపించింది.

హనుమత్ జయంతి ఉత్సవాలు ప్రారంభం

హనుమాన్ జంక్షన్,మే 27 (వార్తాప్రభ) : శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల సందర్భంగా 1008 గులాబి పూల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న దేవాలయ పాలకవర్గ సభ్యులుగా పనిచేసిన మందలపు రాధాకృష్ణ సులోచన దంపతులు. మరియు గొట్టిపాటి సత్యాంజలి గ్రూపుతో కోలాటం కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పోలిమెట్ల కామాక్షి, వల్లభనేని రజిని తదితర మహిళలు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రలో పెద్ద ఎత్తున భూదోపిడీ : బొండా ఉమా మహేశ్వరరావు

విజయవాడ,మే 27 (వార్తాప్రభ) : ఉత్తరాంధ్రలో పెద్ద ఎత్తున భూదోపిడీ జరిగినా చర్యల్లేవని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. సీఎస్ జవహర్‌రెడ్డి ప్రమేయంపై ఆధారా లున్నా చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొండా ఉమా మాట్లాడారు. సీఎం జగన్, ఆయన బంధువుల అండతో సీఎస్ జవహర్‌రెడ్డి భూ కుంభకోణానికి పాల్పడ్డారు. భోగాపురం మండలంలో సీఎస్ రూ.2వేల కోట్ల స్కామ్ చేశారు. జీవో 596 ద్వారా డీఫామ్ పట్టాలను కొట్టేస్తున్న తీరుపై విచారణ లేదా?ఎన్నికల సమయంలో అధికార దుర్వినియోగంపై తీసుకున్న చర్యలేవీ?ఈసీకి చాలాసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. సీఈవో స్పందించనందున జవహర్‌రెడ్డి అక్రమాలపై దిల్లీలో సీఈసీకి ఫిర్యాదు చేస్తాం.

ఈ ఆసనాలు చేస్తే మలబద్ధకం దూరమవుతుంది

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

VARTHAPRABHA HEALTH

చాలా మంది కడుపు సంబంధిత సమస్యలతో బాధపడతారు. అందులో మలబద్ధకం కూడా ఒకటి. దీనికి యోగా ఎలా చెక్‌పెడుతుందో తెలుసుకోండి. యోగాలో ప్రతి ఒక్క సమస్యకి పరిష్కారం ఉంటుంది.

ఇందులో భాగంగా అజీర్ణం, మలబద్ధకానికి కూడా చక్కని యోగాసనాలు ఉన్నాయి. మన దేశంలో ఎప్పట్నుంచో యోగాని చేస్తూ దాని బెనిఫిట్స్ పొందుతున్నారు. ఇందులో అజీర్ణం, మలబద్ధకాన్ని దూరం చేయడానికి కూడా ఆసనాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. ఇప్పుడు కుడి చేతిని వెనక్కి బ్యాలెన్స్ చేయండి. ఎడమ చేతిని తీసుకొచ్చి కుడి మోకాలిపై పెట్టి వీలైతే పాదాన్ని పట్టుకోండి. మొత్తంగా ఫోటోలో చూపినట్లుగా పెట్టండి.

మలబద్ధకాన్ని దూరం చేసే ఆసనాలు..

అర్ధ మత్స్యేంద్రాసనం.. ఇది కూడా చేయడం ఈజీనే. ముందుగా కాళ్ళని చాచి యోగా మ్యాట్‌పై కూర్చోండి. ఇప్పుడు కుడి కాలిని ఎడమ కాలిపై నుంచి తీసుకొచ్చి కాలి పక్కన పెట్టండి.

పవన ముక్తాసనం.. ఈ ఆసనం చేయడానికి ముందుగా యోగా మ్యాట్‌పై పడుకుని రెండు మోకాళ్ళని ఛాతీకి దగ్గరగా ఉంచండి. ఇది మీ కడుపుపై ఒత్తిడిని తీసుకొస్తుంది. దీని వల్ల కడుపులోని గ్యాస్ బయటికి వస్తుంది.

పరివృత్ సుఖాసన.. ఇది సుఖాసన భంగిమలో కూర్చున్నట్లుగా ఉంటుంది. మోకాళ్ళపై చేతులు పెట్టాలి. ఇప్పుడు కుడి చేతిని ఎడమ మోకాలిపై పెట్టి ఎడమచేతిని వెనకాల పెట్టి బాడిని ట్విస్ట్ చేయాలి. ఇదే మరోవైపుకి కూడా చేయండి.

మలాసన.. ఇది ఇండియన్ టాయిలెట్‌పై కూర్చున్నట్లుగా కనిపిస్తుంది. మ్యాట్‌పై నేలపై కాళ్ళతో సగం కూర్చున్నట్లుగా చేసే యోగాసనం. రెండు చేతులు నమస్కారం పెట్టినట్లుగా కూర్చోవాలి. పెల్విక్ ఫ్లోర్ కండరాలను బలంగా చేయడానికి గట్ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది కడుపు, ప్రేగుల్లోని గ్యాస్‌ని దూరం చేసి ప్రేగు కదలికలకి హెల్ప్ చేస్తుంది.

విపరీత యోగాసనం.. నేలపై పడుకుని కాళ్ళని పైకి లేపండి. మోకాళ్ళని వంచకుండా కాళ్ళని నేరుగా గోడకి ఆనించాలి. రెండు చేతులతో పట్టుకోవచ్చు. కాసేపు ఇదే పొజిషన్‌లో ఉంచండి.



క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త క్రిమినల్ చట్టాలు - నల్సార్ వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు

- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కొత్త క్రిమినల్ చట్టాలు- దామోదర్, మాజీ ఐజీ
- దర్యాప్తు ప్రక్రియలకు కాలపరిమితి- రాజశేఖర్, ఐ.పి. ఎస్, డైరెక్టర్, సిడిటిఐ

హైదరాబాద్, మే 27 (వార్తాప్రభ) : అందరికీ న్యాయం అందించడం కోసం సమకాలీన, సాంకేతికతలకు అనుగుణంగా పలు అంశాలను పొందుపరిచి జులై 1 నుంచి దేశంలో అమలు కానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పై అవగాహన కల్పించే ఉద్దేశంతో పత్రికా సమాచార కార్యాలయం, హైదరాబాద్ ఆధ్వర్యాన పాత్రికేయ మిత్రుల కోసం, దేశంలో జులై 1 నుంచి అమలులోకి రానున్న 3 క్రిమినల్ చట్టాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు అదనపు డైరెక్టర్ జనరల్ (పిఐబి) శ్రీమతి శృతి పాటిల్ అధ్యక్షత వహించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలు 150 ఏళ్ల నాటి బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో దేశంలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉద్దేశించినవని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు తెలిపారు. భారత శిక్షా స్మృతి (ఐపీసీ) 1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ)1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 ల స్థానంలో ఈ మూడు చట్టాలు రానున్నాయని ఆయన తెలిపారు. పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) హైదరాబాద్ ఏర్పాటు చేసిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై నిర్వహించిన వార్తాలాప్ – మీడియా వర్క్ షాప్ లో ప్రొఫెసర్ రావు మాట్లాడుతూ, గత ఫిబ్రవరిలో భారత ప్రభుత్వం నోటిఫై చేసి, 2024 జూలై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త క్రిమినల్ చట్టాలు శిక్ష కంటే న్యాయంపై దృష్టి సారిస్తాయని, బాధితుల కేంద్రీకృత న్యాయాన్ని నిర్ధారిస్తాయని చెప్పారు. విచారణను వేగవంతం చేయడం ద్వారా, అసమంజసమైన వాయిదాలను అరికట్టడం ద్వారా – సత్వర న్యాయం అందేలా చూడటానికి కాలపరిమితిని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. సవరించిన క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి అనుగుణంగా నవీకరించబడ్డాయన్నారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యల్లో భాగంగా కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూడు క్రిమినల్ చట్టాలు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఉండనున్నాయని, ఈ చట్టాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని మాజీ ఐజీ ఈ.దామోదర్ అన్నారు. క్రిమినల్ చట్టాల మైక్రో నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం చుట్టూ జరుగుతున్న నేరాల గురించి వివరించారు. కొత్త చట్టాల్లో పేర్కొన్న కమ్యూనిటీ సేవల శిక్షలు మనకు ఇంతకు పూర్వం పూర్తిగా తెలియనివని అన్నారు. వాడుకలో ఉన్న సాంకేతికతకు అనుగుణంగా ఈ మూడు క్రిమినల్ చట్టాల్లో పలు కొత్త నిబంధనలను చేర్చినట్టు చెప్పారు. ఈ చట్టాలు నేరస్తులకు శిక్ష వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడంపైనే దృష్టి పెడతాయన్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయంపై సంఘటన స్థలం నుంచి స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్లైన్లో ఫిర్యాదు చేయవచ్చని, ఆ ఫిర్యాదు రికార్డు అవుతుందని చెప్పారు. నేరస్తులను విచారించేందుకు జ్యుడీషియల్ కస్టడీ కాలపరిమితి పెంచనున్నారని తెలిపారు. పెరిగిన సాంకేతికని నేరాల నియంత్రణకు ఉపయోగించుకోవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల బాధితులను గోల్డెన్ అవర్లో ఆస్పత్రిలో చేర్చితే మరణాలను నివారించవచ్చునన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ చట్టాల ద్వారా బాధితులకు న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకం కలుగుందని చెప్పారు. ఈ చట్టాల వల్ల పరిధితో సంబంధం లేకుండా సంఘటనా స్థలం నుంచే ఫిర్యాదు చేసి ఇ–ఎఫ్ఐఆర్ పొందవచ్చునన్నారు. ఎన్.రాజశేఖర్, ఐ.పి.ఎస్, డైరెక్టర్, సిడిటిఐ కొత్త క్రిమినల్ చట్టాలలో చేసిన మార్పుల గురించి వివరించారు, ముఖ్యంగా మహిళలు, పిల్లల హక్కులపై ఎక్కువ దృష్టి పెట్టడం, న్యాయవ్యవస్థలో మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, కనీస శిక్ష భావన, చిన్న నేరాలకు శిక్షగా సమాజ సేవను ప్రవేశపెట్టడం వంటి ప్రధాన మార్పులను ఆయన వివరించారు. అన్ని దర్యాప్తు ప్రక్రియలకు కాలపరిమితి విధించారని, పదజాలాన్ని పునర్నిర్వచించారని, ఉదాహరణకు 'చైల్డ్' అనే పదం ఇప్పుడు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని నిర్వచిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాజద్రోహాన్ని దేశద్రోహంగా మార్చారని ఆయన అన్నారు. ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలని వ్యవస్థీకృత నేరాలుగా వర్గీకరించినట్లు తెలిపారు. పత్రికా సమాచార కార్యాలయ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ, పత్రికా సమాచార కార్యాలయం, ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించడంలో దాని పాత్రను వివరించారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి కొత్త క్రిమినల్ చట్టాలకు కేంద్ర ప్రభుత్వం మెరుగులు దిద్దినట్లు తెలిపారు. దేశ నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు జులై 1 నుంచి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి 1860), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872లను కొత్త అంశాలతో రూపొందించి కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు తెలిపారు.

విచారణకు డుమ్మా కొట్టిన హేమ.. టైం కావాలంటూ బెంగళూరు పోలీసులకు లేఖ

- వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నానంటూ రిక్వెస్ట్
- తిరస్కరించిన పోలీసులు.. మళ్లీ నోటీసుల జారీకి ప్రయత్నం
- హేమ సహా మొత్తం 86 మందికి నోటీసులు పంపిన సీసీబీ

వార్తాప్రభ సినిమా..

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల విచారణకు నటి హేమ డుమ్మా కొట్టారు. రేవ్ పార్టీలో దొరికిన వారిలో డ్రగ్ తీసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిన 86 మందికి బెంగళూరు సీసీబీ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి సోమవారం (మే 27) రోజు బెంగళూరులోని సీసీబీ కార్యాలయంలో విచారణకు రావాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. హేమ కూడా ఈ నోటీసులు అందుకున్నారు. అయితే, విచారణకు వెళ్లలేదు. దీనిపై బెంగళూరు పోలీసులకు హేమ ఓ లేఖ రాశారు. తాను ప్రస్తుతం వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నానని, విచారణకు హాజరుకాలేనని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు తనకు కొంత సమయం కావాలని పోలీసులను అభ్యర్థించారు. అయితే, హేమ అభ్యర్థనను సీసీబీ తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విచారణకు రమ్మంటూ పోలీసులు మ రోసారి ఆమెకు నోటీసులు పంపనున్నట్లు సమాచారం. ఈ నెల 19న బెంగళూరులోని జీఆర్ ఫాంహౌస్ లో జరిగిన రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఫాంహౌస్ పై దాడి చేసి మొత్తం 103 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ రక్తపరీక్షలు చేయగా.. నటి హేమతో పాటు మొత్తం 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో వీరిని విచారించేందుకు నోటీసులు పంపించారు.

నమ్మలేకపోతోన్నా!.. 'జానీ' రోజుల్ని గుర్తు చేసుకున్న రేణూ దేశాయ్

రేణూ దేశాయ్ తాజాగా తన పాత రోజుల్ని గుర్తు చేసుకుంది. అందమైన అమ్మాయి అంటూ జానీ మూవీలోని సీన్‌ను అభిమానులు రీల్ రూపంలో షేర్ చేశారు. అది చివరకు రేణూ దేశాయ్ కంట పడింది. దీంతో ఆమె తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేస్తూ.. అది నేనేనా? అసలు నమ్మలేకపోతోన్నాను అని తన గురించి తానే చెప్పేసుకుంది. రేణూ దేశాయ్ ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నారు. తన ఇన్ స్టా స్టోరీ పోస్ట్ ఎక్కువగా వైరల్ అవుతున్నారు. రేణూ దేశాయ్ తన జానీ రోజుల్ని గుర్తు చేసుకున్నారు. జానీ సినిమాలో రేణూ దేశాయ్ సీన్‌ను ఇప్పుడు అభిమానులు ట్రెండ్ చేస్తున్నారు. అందమైన అమ్మాయి అంటూ రేణూ దేశాయ్ రీల్ వీడియోని ఫ్యాన్స్ షేర్ చేస్తూ జానీ మూవీని మళ్లీ అందరికీ గుర్తు చేస్తున్నారు. ఈ వీడియో చివరకు రేణూ దేశాయ్ వద్దకు చేరినట్టుంది. ఇది నేనేనా? అస్సలు నమ్మలేకపోతోన్నాను అంటూ రేణూ దేశాయ్ నవ్వేశారు. రేణూ దేశాయ్ చివరగా కనిపించిన చిత్రం జానీ. బద్రి తరువాత జానీలో మాత్రమే రేణూ దేశాయ్ కనిపించింది. పవన్ కళ్యాణ్‌తో చేసిన ఈ రెండు చిత్రాలు అభిమానుల్ని బాగానే ఆకట్టుకున్నాయి. పవన్ కళ్యాణ్‌తో విడిపోయాక రేణూ దేశాయ్ కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే జానీ సినిమాకు సంబంధించిన పోస్టులు వేస్తూ వచ్చారు. చాలా రోజులకు మళ్లీ ఇలా జానీ మూవీ గురించి, అందులోని తన అప్పియరెన్స్ గురించి మాట్లాడారు. అందమైన అమ్మాయి అంటూ రేణూ దేశాయ్ గురించి చూపించిన ఈ రీల్ వీడియో బాగానే ట్రెండ్ అవుతోంది. ఈ రీల్ వీడియో మీద రేణూ దేశాయ్ స్పందిస్తూ.. ఇది నేనేనా? నమ్మలేకపోతోన్నాను అంటూ నవ్వేశారు. ప్రస్తుతం రేణూ దేశాయ్ తన స్టోరీలో పెట్టిన ఈ వీడియో, ఆ కామెంట్ తెగ ట్రెండ్ అవుతోంది. గత వారం అంతా కూడా రేణూ దేశాయ్‌కి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి మధ్య వాగ్వాదం జరుగుతూనే వచ్చింది. ప్రతీ సారి రేణూ దేశాయ్ చేసిన మంచి పనుల్ని, ఆమె మంచితనాన్ని కూడా పవన్ కళ్యాణ్ ఖాతాలో వేస్తుండటంపై ఆమె భగ్గుమన్న సంగతి తెలిసిందే.

రాజమౌళి .. కృష్ణవంశీ .. తేజ గురించి కాజల్ ఏమందంటే ..!

తెలుగు .. తమిళ .. హిందీ భాషల్లో కాజల్ కి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో ఆమె తాజా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'సత్యభామ' రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో కాజల్ పాల్గొన్నారు. తన కెరియర్ కి సంబంధించిన అనేక విషయాలను ఈ కార్యక్రమం ద్వారా పంచుకున్నారు. 'లక్ష్మీ కల్యాణం' సినిమాతో నన్ను తేజ గారు పరిచయం చేశారు. ఆ తర–ువాత 'నేనేరాజు నేనే మంత్రి' .. 'సీత' సినిమాలు చేశాను. డైరెక్టర్ గా ఆయన స్టైల్ డిఫరెంట్ గా ఉంటుంది. అలాగే రాజమౌళి .. కృష్ణవంశీ గార్ల దర్శకత్వంలోను పనిచేశాను. అలాంటి దర్శకులతో కలిసి పనిచేసే అవకాశం రావడం అదృష్టమేనని చెప్పాలి. ఒక్కొక్కరిది ఒక్కో రకమైన పద్ధతి. ఈ ముగ్గురి నుంచి కూడా నేను చాలా విషయాలు నేర్చుకున్నాను" అని అన్నారు. "ఇంతవరకూ తెలుగు .. తమిళ .. హిందీ భాషల్లో కలుపుకుని 65 సినిమాలు చేశాను. పేక్షకుల అభిమానం వల్లనే ఇంత జర్నీ సాధ్యమైందని అనుకుంటున్నాను. ఇక 'సత్యభామ'లో పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా చేశాను. ఇలాంటి ఒక పాత్ర చేయడం ఇదే ఫస్టు టైమ్. ఈ సినిమా తప్పకుండా ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుందని భావిస్తున్నాను" అని చెప్పారు.

ఘనంగా మెరుగుమాల బ్రహ్మయ్య పుట్టినరోజు వేడుకలు

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : ఆదివారం తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ ఉపాధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య 63 వ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండమూడి సీతారామ స్వామి, కొల్లా బత్తుల రామకృష్ణ, ఘంటసాల రామకృష్ణ, బచ్చురాధాకృష్ణ, చిన్నం గంగాధర్ రావు, మట్టుపల్లి బలరాం, పి నాంచారయ్య, మాగంటి శ్రీనివాసరావు, వంగపండు ఆదినారాయణ, సిహెచ్ వాసు, ఎస్ వీరభద్ర రావు, దాసరి గోపాల్, సిహెచ్ రామారావు, సామీ రామ్మోహనరావు, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, సయ్యద్ మహబూబ్ అలీ తదితర సభ్యులు ఇటువంటి రోజు మళ్ళీ మళ్ళీ జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

వై నాట్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన యాచకులకు భోజన సదుపాయం

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : పట్టణంలో 50 మంది యాచకులకు వై నాట్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భోజన సదు–పాయం ఏర్పాటు చేసారు. కీ॥ శే॥ అకేటి ఈశ్వరరావు (భీముడు) వర్ధంతి సందర్భంగా ఆయన భార్య మహాలక్ష్మి, కుమారుడు ప్రసాద్ ల సహాయంతో 50 మందికి భోజన సదు–పాయం ఏర్పాటు చేశారు. సామాజిక మాధ్యమాల నందు వై నాట్ ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవ కార్యక్రమాలు చూసి ప్రసాద్ నిర్ణయించుకోవడం అభినందనీయమని అని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం గొప్ప పుణ్య కార్యక్రమం అని మా నాన్న వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం వై నాట్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులలో కలసి చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రసాద్ తెలిపారు. ఇంకా ఎవరైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలను కుంటే మా నెంబర్ 91212 47676 అని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

రేవంత్ పుట్టిన రోజుకు వృద్ధులకు చీరలు పంపిణీ

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా కలవలపల్లి గ్రామ వాస్తవ్యులైన తాతా సాయి మురళీ కృష్ణ యాదవ్ శ్రీమతి మోహన నాగలక్ష్మి దంపతుల కుమారుడు చి: రేవంత్ సత్య శివరామ్ 7 వ పుట్టినరోజు సందర్భంగా స్థానికంగా ఉన్న మమతా వృద్ధాశ్రమం, శాంతి వృద్ధాశ్రమం మరియు కరుణాపీఠం వృద్ధాశ్రమం లోని వృద్ధులకు చీరలు మరియు అన్నదానం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడుసుమిల్లి వెంకటరత్నం (దొండపాడు బాబాయ్) విచ్చేయగా, కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, యాదవ సంఘం మహిళా కార్యదర్శి కుంభం నాగమణి, దేవస్థానం మాజీ సభ్యులు కంతేటి హరిబాబు మరియు యాదవ సంఘం నాయకులు జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

సీతాదేవి మరణం తెలుగుదేశానికి తీరని లోటు

- సీతాదేవికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రావి, గుడివాడ టీడీపీ నేత వెనిగండ్ల రాము..

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : తనకు మాతృ సమానురాలైన సీతాదేవి మృతి, బాధాకరం తెలుగుదేశం నాయకులు వెనిగండ్ల రాము ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం హైదరాబాద్ వసంత్ సిటీలోని కుమార్తె స్వగృహంలో స్వర్గీయ మాజీమంత్రి ఎర్నేని సీతాదేవి భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి రాము నివాళులర్పించారు. అనంతరం సీతాదేవి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలియజేశారు. సీతాదేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ సీతాదేవి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు, పార్టీ తరఫున మేమంతా సీతాదేవి మరణానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. గుడివాడలో తన గెలుపుకు సీతాదేవి చేసిన కృషిని ఎన్నటికీ మ–రువలేనని, ముఖ్యంగా రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా మన ప్రాంత అభివృద్ధికి సీతాదేవి ఎంతో కృషి చేశారని కొనియాడారు. సీతాదేవి స్ఫూర్తితో, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా గుడివాడ అభివృద్ధికి పాటు పడతానాని తెలియజేశారు.

మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో పేలు సేవా కార్యక్రమాలు

- మానవతా బలోపేతానికి పలువురి ప్రముఖుల సహాయాలు, వితరణలు..
- పేదరాలైన మెరిట్ విద్యార్థి పావనికి రూ.5000/- ప్రోత్సాహక బహుమతి..
- 2024 -25 వ సంవత్సరానికి గాను గుడివాడ శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక..

గుడివాడ,మే 27 (వార్తాప్రభ) : ఆదివారం ఉదయం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం స్థానిక మానవతా కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నెలవారి కార్యక్రమాల సమీక్ష తరువాత అతిథులు కేవీ కామర్స్ అధినేత కొమ్ము వెంకటేశ్వరరావు, కైకలూరు ఎమ్మెల్యే పి.ఏ. వంగా శ్రీనివాస్ అంతేకాకుండా అనేక రంగాలలో అవార్డులు రివార్డులు పొందిన వ్యక్తి ఈ ఇరువురికి బొకేలతో శాలువాలతో వె–ుమోంటోలతో ఘనంగా సత్కరించడం జరిగినది. అలాగే సత్యనారాయణ (నవ్వుల బాబు) బసవేశ్వర రావు, లింగం శివప్రసాద్, సామి రామ్మోహన్ రావు ఇతరులు శాలువాలతో బొకేలతో సత్కరించారు. జమ్మూ పావనికి టెన్త్ క్లాసులో 600కు గాను 567 మార్కులు సాధించి న మెరిట్ మరియు పేదరాలు అయినందువల్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున 5000 రూపాయలు చెక్కు ప్రోత్సాహక బహుమతిగా అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగినది. అంతేకాకుండా మానవతా సభ్యురాలు అయిన జి శైలజ కూడా పావనికి 500 రూపాయల క్యాష్ అందజేయడం జరిగినది. 2024 –25 వ సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ సభ్యులుగా అన్నపురెడ్డి గోపి రెడ్డి, ప్రెసిడెంట్ గా, నందమూరి పద్మజ, సెక్రటరీగా, కోశాధికారిగా గంటా చంద్రశేఖర రావు మరియు మిగతా 6 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. డైరెక్టర్ బోర్డులో ఛైర్మన్‌గా పిన్నమనేని వేణుగోపాలరావు, కో చైర్మన్‌గా దండమూడి జయలక్ష్మి, ఉప్పలపాటి మారుతి ప్రసాద్ గారు కన్వీనర్ గా మిగతా ఆరుగురిని డైరెక్టర్లుగా, అడ్వైజరీ బోర్డు మెంబర్స్ గా మరో తొమ్మిది మందిని నిర్ణయించడం జరిగింది. కొత్త కార్యవర్గానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అభినందనలు తెలియజేసినది. కానూరి గీత (యూఎస్ఏ) వారి తల్లిదండ్రుల వివాహ వార్షిక మహోత్సవ సందర్భంగా మానవతా ఆఫీసునకు వాటర్ ప్రూఫ్ టెంట్ నిమిత్తం 15 వేల రూపాయలు, టెంట్ కూడా స్పాన్సర్ చేయడం జరిగింది. కొమ్ము వెంకటేశ్వర్లు, సామి రామమోహన రావు లు శాంతిరథం మెయింటెనెన్స్ నిమిత్తము ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు చొప్పున వితరణ చేయడం జరిగినది. మాజీ చైర్ పర్సన్ గుడివాడ మున్సిపాలిటీ లంకా దాసరి ప్రసాద్ ఉపన్యసిస్తూ మన మానవతా సంస్థ ఆఫీసునకు మున్సిపల్ వాటర్ కనెక్షన్ ఇచ్చేటట్లు చేయడానికి కృషి చేస్తానన్నారు వారి కి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. మానవతా సంస్థ సభ్యురాలు అయిన రమణి ఆమె తల్లి సజ్జల రాజా రామ్ జ్ఞాపకార్థము (రమణి సౌజన్యముతో) మన మానవతా సభ్యులందరికీ అల్పాహారం టీ అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు సంస్థ ఫౌండర్ గుత్తా రమేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు, చైర్మన్ మారుతి ప్రసాద్, కో చైర్మన్ వేణుగోపాలరావు, సంస్థ ప్రెసిడెంట్ జయలక్ష్మి, ట్రెజరర్ గోపి రెడ్డి, కార్యవర్గ సభ్యులు గంటా చంద్రశేఖర రావు, కోన రామారావు, చలువది రామ్మోహన్ రావు, సాగిరాజు ఉదయభాస్కర్ రాజు, నాగేశ్వర శర్మ దంపతులు, డైరెక్టర్లు సీతారామ స్వామి, అడ్వైజరీ బోర్డు సభ్యులు నందమూరి పద్మజ, శైలజ, పార్వతి, రాధ, బొగ్గవరపు తిరుపతయ్య, వెంకన్న బాబు, దుడ్డు చిన్న, మెరుగు మాలబ్రహ్మయ్య, సామి రామ్మోహన్ రావు, జి. రామకృష్ణ, చిన్నం గంగాధర్, భాస్కర్ రెడ్డి, బసవ నాగన్న, లక్ష్మీ, లాయర్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188